

అప్పుడే.. భగభగ

మండిపడుతున్న భానుడు

రాజమహేంద్రవరం సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): భానుడు మండిపడుతున్నాడు..భగభగలాడిపోతున్నాడు.. జనం తట్టుకోలేక ఆపసోపాలు పడుతున్నారు.. 10 గంటలు దాటిన తరువాత బయటకు రావాలంటేనే భయపడుతున్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో ఉష్ణోగ్రతలు ఒక్కసారిగా పెరిగాయి. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ గురువారం ఉష్ణోగ్రతల వివరాలు వెల్లడించింది. అల్లూరి సీతారామరాజు జిల్లా అడ్డతీగలలో గురువారం 40.9 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదైంది. శుక్రవారం 38.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది.చింతూరులో 38.5 నమోదైంది. శుక్రవారం 38.9 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉన్నట్టు సమాచారం. దేవీపట్నంలో 42.5 డిగ్రీలు నమోదు కాగా శుక్రవారం 39.0 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. గంగవరంలో 41.3 డిగ్రీలు నమోదైంది. శుక్రవారం 38.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. రంపచోడవరంలో 41.9 డిగ్రీలు నమోదైంది. శుక్రవారం 38.8 డిగ్రీలు ఉష్ణోగ్రత నమోదయ్యే అవకాశం ఉంది. తూర్పుగోదావరి జిల్లా చాగల్లులో గురువారం 39.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదైంది. గోకవరంలో 40.0 గోపాలపురంలో 40.0 , కడియంలో 37.0,కోరుకొండలో 40.0, కొవ్వూరులో 39.3, నల్లజర్లలో 39.1 , నిడదవోలులో 39.8, పెరవలిలో 38.3, రాజమహేంద్రవరంలో 39, రూరల్‌లో 38.9, రాజానగరంలో 37.8, రంగంపేటలో 37.2, సీతానగరంలో 40.8, తాళ్ళపూడిలో 40.3, ఉండ్రాజవరంలో 38.9 డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. శుక్రవారం ఆయా ప్రాంతాల్లో రెండు డిగ్రీల ఉష్ణోగ్రత తగ్గనున్నది. కాకినాడ జిల్లా జగ్గంపేటలో 38.0 డిగ్రీలు, కాజులూరులో 37.3, కోటనందూరులో 38.2 , పెద్దాపురంలో 37.8, పిఠాపురంలో 36.7 , సామర్లకోటలో 37.5, తునిలో 38.2, కోనసీమ జిల్లా ఆలమూరులో 37.8 డిగ్రీలు, అంబాజీపేటలో 37.6, ఆత్రేయపురంలో 38.3, కొత్తపేటలో 37.5, పి గన్నవరంలో 37.4, రావులపాలెంలో 37.8డిగ్రీలు ఉష్ణోగ్రతలు నమోదైంది. శుక్రవారం ఒకటి నుంచి రెండు డిగ్రీల తగ్గే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ స్పష్టం చేసింది.

విషాద..జర్నీ!

మృత్యు శకటం 7

అతి వేగం ప్రమాదం.. అయినా ప్రైవేట్ ట్రావెల్ బస్ డ్రైవర్లు ఎక్కడా తగ్గరు.. వేగంగా దూసుకుపోతారు.. ఏలూరులోని చొదిమెళ్ల దగ్గర గురువారం తెల్లవారుజామున జరిగిన ఘోర ప్రమాదమే అందుకు ఉదాహరణ.. రమణ ట్రావెల్స్ బస్సు బుధవారం రాత్రి హైదరాబాద్ నుంచి కాకినాడకు 34 మంది ప్రయాణికులతో బయలుదేరింది.. డ్రైవర్ వేగంగా వస్తున్నాడు.. రోడ్డు మధ్యలో లారీ రూపంలో మృత్యుశకటం ఆగిపోయింది.. అయినా ప్రైవేట్ బస్ డ్రైవర్ అంచనా వేయలేక పోయాడు.. వెనుక నుంచి వేగంగా ఢీకొట్టాడు.. అతివేగం.. నిర్లక్ష్యం డ్రైవర్ సహా ముగ్గురి ప్రాణాలు తీసింది.. వీరిలో కాకినాడ జిల్లాకు చెందిన వారే ముగ్గురు ఉండడం తీవ్ర విషాదంలో నింపింది.



ప్రమాదంలో నుజ్జునుజ్జయిన ప్రైవేటు ట్రావెల్స్ బస్సు

తప్పదు మా గురి!



ఎక్కడైనా.. ఎప్పుడైనా తప్పదు మా గురి అంటున్నారు మహిళా అధికారిణులు.. మహిళా దినోత్సవం సందర్భంగా కాకినాడ, తూర్పు గోదావరి జిల్లాల్లో గురువారం క్రీడా పోటీలు ప్రారంభించారు.. కాకినాడలో ఒక మహిళా ఉద్యోగి జావలిన్‌త్రోతో లక్ష్యంపై పెట్టిన గురి చూస్తే షాకవాల్సిందే మరి..

- 6లో

స్వగృహమస్తు!



పేదింటికి ప్రభుత్వం చేయూత

- సొంతింటి కోసం దరఖాస్తులు
- ఉమ్మడి తూ.గో. జిల్లాలో వెల్లువ
- ఇప్పటి వరకు 23,359 దరఖాస్తులు
- 95 శాతం సొంతస్థలం ఉన్నవారే
- సచివాలయాల ద్వారా స్వీకరణ
- ఈ నెలాఖరు వరకు ఛాన్స్
- తహశీల్దార్ల ద్వారా పొజిషన్ సర్టిఫికెట్
- ఈ నెల 10 నుంచి వడపోత
- లబ్ధిదారుకు రూ.2.50 లక్షలు
- గతంలో ఇళ్లు పొందితే ఏరివేత
- సొంత స్థలం లేనివారికి స్థలం

(కాకినాడ,ఆంధ్రజ్యోతి)

పేదింటి కలను నెరవేర్చేందుకు కూటమి ప్రభుత్వం వడివడిగా అడుగులు వేస్తోంది. వీరి సొంతింటి కలను తీర్చేందుకు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తోంది. ప్రస్తుతం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా వ్యాప్తంగా పేదలు పెద్ద ఎత్తున దరఖాస్తులు చేస్తున్నారు. దీంతో ఇప్పటి వరకు 23,359మంది దరఖాస్తులు గృహనిర్మాణశాఖకు చేరాయి. గడువు ముగియనున్న ఈ నెలాఖరునాటికి మరో పది వేల వరకు వినతులు రావొచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. అత్యధికంగా కాకినాడ జిల్లాలో 18వేలు, తూర్పుగోదావరి జిల్లాలో 10,559, కోనసీమ జిల్లాలో 4,800 వరకు దరఖాస్తులు వచ్చాయి. వీటిని ఈ నెల 10వతేదీ నుంచి వడపోత పోయడానికి గృహనిర్మాణశాఖ కసరత్తు ప్రారంభించింది. గతంలో ప్రభుత్వం నుంచి ఇళ్ల లబ్ధిదారులుగా ఉన్నట్టు తేలితే అర్హుల జాబితా నుంచి తప్పించనున్నారు. వచ్చిన మొత్తం దరఖాస్తుల్లో 95శాతం మందికి పైగా సొంతంగా ఇంటి స్థలం ఉన్నవారే. ఈ నేపథ్యంలో వీరికి సొంత స్థలాలు ఉన్నట్టు నిర్ధారించేలా ఆయా మండలాల తహశీల్దార్ల నుంచి గృహనిర్మాణశాఖ అధికారులు పొజిషన్ సర్టిఫికెట్లు సేకరిస్తున్నారు. మరోపక్క లబ్ధిదారులుగా ఎంపికైన వారి సొంతింటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షలు మంజూరు చేయనుంది.

నాడు పేదల పేరు..దోపిడీ జోరు..

ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లాలో గత వైసీపీ ప్రభుత్వం జగనన్న ఇళ్ల స్థలాల పేరుతో పేదలను నిలువునా ముంచేసింది. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 3.06 లక్షల మందిని పేదల ఇళ్లస్థలాలకు అర్హులుగా గుర్తించింది. వీరందరికి 7,610 ఎకరాలు అవసరమవుతాయని నిర్ధారించారు. ఇందులో రెండు వేల ఎకరాలు ప్రభుత్వ భూమి కాగా మిగిలిన 5,610 ఎకరాల ప్రైవేటు భూములను రూ.2,200 కోట్లకుపైగా వెచ్చించి కొనుగోలు చేసింది. ఈ క్రమంలో పేదల ఇళ్లస్థలాలకు అనువైన ప్రాంతాలు కాకుండా కేవలం స్థానిక అధికార పార్టీ నాయకులకు ఆర్థికంగా కలిసి వచ్చే ప్రాంతాలను గుర్తించి వాటిని అధిక ధరలకు కొనుగోలు చేశారు. ఆయా స్థలాల్లో అధికారులు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 1,540 వరకు లేఅవుట్లు వేశారు. ఇందులో వెయ్యికిపైగా లేఅవుట్ల వరకు వర్షాలకు నిండా మునిగిపోయేవే. 150 ఎకరాల కరప సెంట్రల్ లేఅవుట్ దగ్గర నుంచి, జగన్ ప్రారంభించిన కొమరగిరి లేఅవుట్, రాజమహేంద్రవరానికి సమీపంలోని ఆవ భూములు ఇలా చాలా వరకూ పనికిరాని లేఅవుట్లు వేశారు. వీటిలోనే లబ్ధిదారులు ఇళ్లు కట్టుకోవాలని ప్రభుత్వం ఒత్తిడి తెచ్చింది.అయినా ఆ లేఅవుట్లలో స్థలాలు మాకొద్దంటూ పేదలు భీష్మించడంతో లక్షలాది స్థలాలు ఖాళీగా ఉండిపోయాయి. ఇన్ని చేదు అనుభవాల నేపథ్యంలో కూటమి ప్రభుత్వం పేదలకు సొంతింటి కలను నెరవేర్చే విషయంలో అనేక జాగ్రత్తలు తీసుకుంటూ ముందుకు కదులుతోంది. దానిలో భాగంగా సొంతిళ్లు కట్టుకోవాలనుకునే లబ్ధిదారులకు ఆర్థికంగా సాయం అందించేందుకు సచివాలయాల ద్వారా దరఖాస్తులు స్వీకరిస్తుంది.తొలుత సొంత ఇంటి స్థలం ఉన్న వారికి ప్రాధాన్యత కల్పిస్తామని తెలిపింది. సొంత స్థలం లేనివారికి స్థలం సేకరించి ఇవ్వడానికి కసరత్తు చేస్తోంది.

ఇప్పుడు ఎక్కువ మంది వారే..

కూటమి ప్రభుత్వ ఆదేశాలతో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా సచివాలయాల ద్వారా అధికారులు సొంతింటికోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు. నవంబరు చివరలో ప్రారంభించిన ఈ దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఈ నెలాఖరుతో ముగియనుంది. ఇప్పటి వరకు ఉమ్మడి జిల్లావ్యాప్తంగా 23,359 మంది పేదలు దరఖాస్తు చేసుకున్నారు. కాకినాడ జిల్లాలో ఇప్పటి వరకు 18వేల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో 1,700 మంది వివిధ మునిసిపాలిటీల పరిధిలో దరఖాస్తు చేసుకున్నారు. తూర్పుగోదావరి జిల్లాలో 10,559 మంది దరఖాస్తు చేసుకున్నారు. అత్యధికంగా నల్లజర్ల మండలంలో 2,396 మంది,గోపాలపురం 1,143, రాజానగరం మండలంలో 1,060 మంది చొప్పున దరఖాస్తు చేసుకున్నారు.డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లాలో 4,800 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఈ నెలాఖరు వరకు ఛాన్స్ ఉండడంతో మరో పది వేల వరకు దరఖాస్తులు రావచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు. వచ్చిన దరఖాస్తుల్లో 95 శాతం మంది సొంతంగా ఇంటి స్థలం ఉన్నవారే.ఈ నేపథ్యంలో వీరికి సొంత స్థలం ఉన్నట్టు ఆయా మండలాల తహశీల్దార్లతో పరిశీలించి పొజిషన్ సర్టిఫికెట్‌ను అధికారులు తీసుకుంటున్నారు.ఇప్పటికే సగం దరఖాస్తులకు సంబంధించి ప్రక్రియ ముగిసింది.

10 నుంచి యాప్‌లో వివరాలు..

ఇళ్ల లబ్ధిదారులకు సంబంధించిన యాప్‌లో ఈనెల 10 నుంచి అధికారులు వివరాలు నమోదు చేయనున్నారు. గతంలో వీరు ఎప్పుడైనా, ఎక్కడైనా ప్రభుత్వం నుంచి స్థలం లేదా ఇళ్లు పొంది ఉన్నారా?లేదా?అనేది గుర్తించనున్నారు. ఒకవేళ పాత లబ్ధిదారుడైతే అర్హుల జాబితా నుంచి తొలగించనున్నారు.మరో పక్క అర్హుల జాబితాకు సంబంధించి వడపోత పూర్తయితే వాటిని కేంద్ర ప్రభుత్వ హౌసింగ్ వెబ్‌సైట్, పట్టణం, గ్రామీణ ప్రాంతం విభాగంలో అప్‌లోడ్ చేయనున్నారు. లబ్ధిదారుడు పథకానికి అర్హత సాధిస్తే ఇంటి నిర్మాణానికి ప్రభుత్వం రూ.2.50 లక్షలు మంజూరు చేయనుంది. ఇందులో కేంద్రం వాటా రూ.1.50 లక్షలు. ఈ నేపథ్యంలో ప్రతి దరఖాస్తును అధికారులు క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. సొంతింటి స్థలం లేని పేదల దరఖాస్తులను సైతం అధికారులు పరిశీలిస్తున్నారు. వచ్చిన దరఖాస్తులను బట్టి ఎంత భూమి సేకరించాల్సి ఉంటుందనే దానిపై అంచనాకు వచ్చి స్థల సేకరణపై దృష్టిసారించనున్నారు.



కలెక్టరేట్‌లో మద్యం దుకాణాలకు దరఖాస్తులు అందజేస్తున్న గీత కార్మికులు

గీత కార్మికుల దుకాణాల కేటాయింపులో..

స్వల్ప వివాదం

- దరఖాస్తులు తిరస్కరించారని ఇద్దరి ఆరోపణ
- 16మద్యం దుకాణాలకు 231 మంది అభ్యర్థుల దరఖాస్తు
- నేటి నుంచి మద్యం అమ్మకాలు

కలెక్టరేట్(కాకినాడ), మార్చి 6(ఆంధ్రజ్యోతి): గీత కార్మికులకు మద్యం దుకాణాల కేటాయింపులో వివాదం నెలకొంది. తాము నిర్ణీత గడువులో దరఖాస్తులు సమర్పించినా తిరస్కరించారని ఇద్దరు దరఖాస్తుదారులు వివాదానికి దిగారు. దీంతో మద్యం కేటాయింపుల ప్రక్రియ రసాభాసగా మారింది. కాకినాడ కలెక్టరేట్‌లో గురువారం గీత కార్మికులకు 16 మద్యం దుకాణాల కేటాయింపు ప్రక్రియ చేపట్టారు. జిల్లా రెవెన్యూ అధికారి వెంకట్రావు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ డిప్యూటీ కమిషనర్ చైతన్యమురళి జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్‌శాఖ అధికారి కృష్ణకుమారి సమక్షంలో లాటరీ పద్ధతిలో షాపులను కేటాయించారు. సామర్లకోటలో ఉన్న 161 మద్యం దుకాణం కేటాయింపు విషయంలో వివాదం నెలకొంది. దీనికోసం ఇల్లా అప్పలరాజు, ఇల్లా శ్రీనివాసరావు దరఖాస్తు చేశారు. వీరిద్దరూ అనకాపల్లి జిల్లా ఎస్.రాయవరం మండలం పెదఉప్పలం గ్రామానికి చెందిన వారు కావడంతో అనర్హులుగా ప్రకటించారు. తాము 20ఏళ్లుగా తిమ్మాపురంలో ఉంటున్నామని తమ దరఖాస్తులను పరిశీలించి లాటరీలో పాలుపంచుకునే అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా చేయలేమని అధికారులు చెప్పడంతో డిపాజిట్ సొమ్ము రూ.2 లక్షల చొప్పున తిరిగి ఇవ్వాలని కోరారు. తాము ఎస్‌హెచ్‌వోలకు దరఖాస్తు చేసినప్పుడే తిరస్కరిస్తే ఈ సమస్య వచ్చేది కాదని వారు అధికారులతో వాగ్వాదం చేశారు. తప్పు అంతా ఎక్సైజ్ అధికారులదేనని వాదనకు దిగారు. దీనిపై ఉన్నతాధికారులను సంప్రదించి న్యాయం చేసే ప్రయత్నం చేస్తామని ఎక్సైజ్ శాఖాధికారి బదులివ్వడంతో వివాదం సద్దుమణిగింది.

ప్రభుత్వానికి రూ.94లక్షల ఆదాయం

లైసెన్సు ఫీజు రూపంలో ప్రభుత్వానికి రెండేళ్లకు రూ.94లక్షలు ఆదాయం వచ్చింది. మొత్తంగా 16దుకాణాలకు 231మంది అభ్యర్థులు దరఖాస్తు చేయగా దీనిలో రెండింటిని తిరస్కరించారు. ఒక్కొక్కరు రెండు నుంచి నాలుగు దరఖాస్తులను దాఖలు చేసి అదృష్టాన్ని పరీక్షించుకున్నారు. ఈ కొత్త మద్యం దుకాణాల్లో శుక్రవారంనుంచి అమ్మకాలు చేయనున్నారు. 16 మద్యం దుకాణాలకుగాను 15 దుకాణాలకు గురువారం లైసెన్సులు జారీ చేశారు. ఒక మద్యం దుకాణం లైసెన్సు జారీ కాలేదు. శుక్రవారం మిగిలిన ఒక మద్యం దుకాణానికి లైసెన్సు ఇస్తామని అధికారులు తెలిపారు.

పాడా కార్యాలయ పనులు త్వరగా పూర్తి చేయాలి

- కలెక్టర్ షాన్‌మోహన్



పాడా కార్యాలయం ఏర్పాటు పనులను పరిశీలిస్తున్న కలెక్టర్

పిఠాపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): పిఠాపురంలోని మునిసిపల్ అతిథిగృహంలో పాడా కార్యాలయం ఏర్పాటు,ఆధునికీకరణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షాన్మోహన్ ఆదేశించారు. గురువారం ఆయన పాడా కార్యాలయ ఏర్పాటు పనులను పరిశీలించారు.పిఠాపురం, గొల్లప్రోలు,కొత్తపల్లి మండలాల పరిధిలోని పట్టణాలు,గ్రామాల్లో ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు పూర్తిస్థాయిలో అమలయ్యేలా పాడా వ్యవస్థ పర్యవేక్షిస్తుందని కలెక్టర్ అన్నారు. ఇందునిమిత్తం పాడాకు ప్రత్యేకంగా అధికారులను నియమించామన్నారు. ఆయన వెంట పాడా ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌బాబు, ఏపీడీ వసంతమాధవి, మునిసిపల్ కమిషనరు కనకారావు ఉన్నారు.

11న లేదా 14న ప్రారంభోత్సవం

పాడా కార్యాలయాన్ని రాష్ట్ర ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ ప్రారంభించనున్నారు. ఈనెల 11న లేదా 14న ఆవిర్భావ వేడుకలకు వచ్చే సమయంలో ప్రారంభోత్సవం నిర్వహించాలని అధికారులు భావిస్తున్నారు.

నేడు జనసేనలోకి మాజీ ఎమ్మెల్యే దొరబాబు

- పిఠాపురంలో వైసీపీకి బిగ్ షాక్
- జడ్పీ వైస్‌చైర్మన్ సహా పలువురి రాజీనామాలు

పిఠాపురం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): పిఠాపురం మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు శుక్రవారం జనసేనలో చేరనున్నారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ సమక్షంలో ఆయన పార్టీతీర్థం పుచ్చుకోనున్నారు. దొరబాబు జనసేనలో చేరుతున్న వేళ పిఠాపురంలో వైసీపీకి భారీషాక్ తగిలింది. ఆ పార్టీకి ఉమ్మడి తూర్పుగోదావరి జడ్పీ వైస్‌చైర్మన్ బుర్రా అనుబాబు, పిఠాపురం ఎంపీపీ కన్నాబత్తుల కామేశ్వరరావు, పిఠాపురంమునిసిపల్ వైస్‌చైర్మన్ కొత్త పల్లి పద్మబుజ్జి, సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షుడు నడిగడ్ల చింతలరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ మొగలి బాబ్జి, ఏలేరు డిస్ట్రిబ్యూటరీ కమిటీ మాజీ చైర్మన్ తుమ్మలబాబు రాజీనామాలు ప్రకటించారు. గత ఆగస్టు నెలలో వైసీపీకి రాజీనామా చేసిన దొరబాబు అప్పటినుంచి రాజకీయంగా స్తబ్ధుగా ఉన్నారు. కొద్దిరోజుల క్రితం కుటుంబసభ్యులతో కలిసి పవన్‌కల్యాణ్‌ను కలిసిన అనంతరం జనసేనలో చేరికకు గ్రీన్‌సిగ్నల్ లభించింది. ఈనెల 9న చేరిక ఉంటుందని భావించినప్పటికీ రెండురోజులు ముందుగానే 7న పార్టీలో చేరాలని దొరబాబుకు సమాచారం ఇచ్చారు. ఈ నేపథ్యంలో వైసీపీకి చెందిన పలువురు కీలక నేతలు, ప్రజాప్రతినిధులు ఆయనకు మద్దతుగా జనసేనలో చేరుతున్నట్లు ప్రకటించారు. పిఠాపురం మునిసిపాలిటీ, గొల్లప్రోలు నగర పంచాయతీలకు చెందిన పలువురు కౌన్సిలర్లు, పిఠాపురం, గొల్లప్రోలు, కొత్తపల్లి మండలాలకు చెందిన సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, ప్రజాప్రతినిధులు వైసీపీని వీడి దొరబాబుతోపాటు జనసేనలో చేరనున్నారు. గొల్లప్రోలు మండలం చేబ్రోలులోని పవన్‌కల్యాణ్ నివాసంలో జనసేన ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావుతోపాటు కాకినాడ ఎంపీ ఉదయ్‌శ్రీనివాస్, జనసేన జిల్లా అధ్యక్షుడు, కౌడా చైర్మన్ తుమ్మల బాబును మాజీ ఎమ్మెల్యే దొరబాబు మర్యాదపూర్వకంగా కలిశారు.

కట్టాల్సిందే

- పన్నుల వసూలే లక్ష్యంగా నగరపాలక అధికారుల అడుగులు
- మార్చి చివరికి పాతబకాయిలన్నీ వసూలు చేయాలని నిర్ణయం
- మొండి బకాయిదారులకు నోటీసులు
- పన్నులు చెల్లించని వారి ఇంటి కుళాయిలు కట్
- ఖాళీ స్థలాల వద్ద 'స్థలాలను జప్తు చేస్తాం' అంటూ బ్యానర్ల ఏర్పాటు
- అద్దెలు చెల్లించని దుకాణాల సీజ్
- పన్ను వసూలుపై కమిషనర్ సమీక్షలు



కాకినాడలో పన్ను చెల్లించని ఖాళీ స్థలాల వద్ద ఏర్పాటు చేసిన బ్యానర్లు

(కాకినాడ- ఆంధ్రజ్యోతి)

పన్నుల వసూలే లక్ష్యంగా కాకినాడ నగరపాలక రెవెన్యూ అధికారులు అడుగులు వేస్తున్నారు. కోట్లాది రూపాయల మేర పేరుకుపోయిన మొండి బకాయల వసూలుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి పాతబకాయిలు మొత్తాన్ని రాబట్టాలని టార్గెట్ పెట్టారు. నెలాఖరునాటికి పన్ను బకాయిలు వసూలు చేసి తీరాలని కమిషనర్ ఆదేశించడంతో రెవెన్యూఅధికారులు ఉరుకులుపరుగులు పెడుతున్నారు. దీంతో పన్నుల వసూలుపై ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు. కుళాయిల కనెక్షన్లు తొలగించడం, ఖాళీ స్థలాల వద్ద జప్తుచేస్తామంటూ హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేయడం, మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో అద్దె చెల్లించని దుకాణదారులకు నోటీసులు ఇవ్వడం, అవసరమైతే షాపులు సీజ్ వంటి చర్యలు చేపడుతున్నారు.

పన్నుల వసూలుకు ప్రత్యేక బృందాలు..

పన్నుల వసూలుకు నగరపాలక అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. మొండిబకాయిదారుల బకాయిలను ముక్కుపిండి వసూలు చేసేందుకు సిద్ధమయ్యారు. ఈ నెలాఖరు నాటికి అనుకున్న లక్ష్యం పూర్తికి ప్రతి వార్డులో నోడల్ ఆఫీసర్లు, అడ్మిన్ సెక్రటరీలను అప్రమత్తం చేశారు. వారు తమ పరిధిలోని డివిజన్లలో బకాయిదారుల ఇళ్లకు వెళ్లడం.. వారికి నోటీసులు ఇవ్వడం, స్పందించకపోతే ఆ ఇంటికి చెందిన మంచినీటి కుళాయిని తొలగించడం చేస్తున్నారు. ఖాళీస్థలాలు(వేకెంట్‌ల్యాండ్) పన్నులు చెల్లించనివారి ఖాళీస్థలాలవద్ద 'ఖాళీ స్థలం పన్ను చెల్లించకపోవడం వల్ల స్థలం జప్తు చేస్తున్నాం' అంటూ హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేస్తున్నారు. ఇక మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో దుకాణాలను వాడుకుంటూ.. అద్దెలు చెల్లించని దుకాణదారుల షాపులను సీజ్ చేస్తున్నారు. న్యాయపరమైన నోటీసులు ఇస్తున్నారు. ఇప్పటివరకు కాకినాడ నగరంలో 200 వరకు మంచినీటి కుళాయిలను కట్ చేసినట్టు నగరపాలకరెవెన్యూ అధికారులు తెలిపారు. వేకెంట్ ల్యాండ్ ట్యాక్స్ చెల్లించని 15 ఖాళీ స్థలాల వద్ద జప్తు హెచ్చరిక బ్యానర్లు ఏర్పాటు చేశారు. 150 ఖాళీస్థలాలవద్ద ఇలాంటి బ్యానర్లు ఏర్పాటు చేయాల్సి ఉంది. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో అద్దె చెల్లించని దుకాణాలు 11 వరకు సీజ్ చేసినట్టు నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ కె.టి.సుధాకర్, డిప్యూటీ కమిషనర్ మనోహర్ తెలిపారు.

పేరుకుపోయిన బకాయిలు..

కాకినాడ నగరపాలక సంస్థ పరిధిలో ఆస్తి, కుళాయిలు, షాపింగ్ కాంప్లెక్స్ దుకాణాలు, ఖాళీ స్థలాల పన్ను బకాయిలు రూ.కోట్ల మేర భారీగా పేరుకుపోయాయి. నగరపాలక సంస్థకు ఈ మొండిబకాయిలు భారంగా మారాయి. ఆస్తిపన్నుకు సంబంధించి పాత బకాయిలు రూ.5 కోట్లు, ప్రస్తుత సంవత్సరానికి సంబంధించి రూ.8.8కోట్లు ఇలా మొత్తం రూ.13.8 కోట్ల బకాయిలు వసూలు కావాల్సి ఉంది. ఇక ఖాళీస్థలాలపై పన్నులు రూ.2.5కోట్లు వసూలు కావాలి. మంచినీటి కుళాయిలకు సంబంధించి పాత బకాయిలు రూ.5.2కోట్లు, ప్రస్తుత సంవత్సరానికి రూ.2.3కోట్లు ఇలా రూ.7.5కోట్లు వసూలు కావాల్సి ఉంది. మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్సుల్లో దుకాణాలను అద్దెకు తీసుకుని అద్దెలు చెల్లించని వారినుంచి రూ.90 లక్షల మేర బకాయిలు రావాలి. రూ.25కోట్ల మేర పన్ను బకాయిల ఆదాయం నగరపాలక సంస్థకు సమకూరాల్సి ఉంది.

పన్ను చెల్లింపుపై విస్తృత అవగాహన..

ప్రజలకు పన్ను చెల్లింపుపై నగరపాలక అధికారులు విస్తృతంగా అవగాహన కల్పిస్తున్నారు. పన్నులు చెల్లించడంవల్ల కలిగే ప్రయోజనాలు, చెల్లించకపోవడం వల్ల కలిగే నష్టాలను వివరిస్తున్నారు. పన్నులు ఈ నెలాఖరు నాటికి చెల్లిస్తే సాధారణ వడ్డీ మాత్రమేనని, ఏప్రిల్‌నుంచి బకాయిలపై అధిక వడ్డీ వసూలు చేసే పరిస్థితి ఉంటుందని అప్రమత్తం చేస్తున్నారు.

ప్రశాంతంగా ఇంటర్మీడియట్ పరీక్షలు



కాకినాడలో పరీక్ష రాసి బయటకు వస్తున్న విద్యార్థులు

కాకినాడ రూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జిల్లాలోని 56 పరీక్షాకేంద్రాల్లో ఇంటర్ ప్రథమ సంవత్సరం గణితం 1ఎ, వృక్షశాస్త్రం, సివిక్స్ పరీక్షలు గురువారం ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈవో జీజీకే నూకరాజు తెలిపారు. పరీక్షలు ఉదయం 9నుంచి మధ్యాహ్నం 12గంటల వరకూ జరిగాయన్నారు. ఈ పరీక్షలకు జనరల్ విభాగంలో 23,237మంది విద్యార్థులు హాజరుకావాల్సి ఉండగా 22,354మంది హాజరయ్యారని, 883మంది విద్యార్థులు పరీక్ష రాయలేదని తెలిపారు. ఒకేషనల్ విద్యార్థులు 1812 మంది హాజరుకావాల్సి ఉండగా 1675మంది పరీక్షలకు హాజరుకాగా 137మంది గైర్హాజరయ్యారన్నారు. శుక్రవారం ఇంటర్ ద్వితీయ సంవత్సర విద్యార్థులకు సంబంధించిన గణితం 2ఏ, వృక్షశాస్త్రం, సివిక్స్ పరీక్షలు జరుగుతాయని తెలిపారు.

జనసేన ఆవిర్భావ సభకు చురుగ్గా ఏర్పాట్లు 7

కలెక్టరేట్ ఎదుట కట్లపాము కలకలం 6



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న మహి

మహిళా చైతన్యం

ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం, కాలుష్య నివారణపై ఇంటర్ విద్యార్థిని అలుపెరగని పోరాటం



సమాజ సేవలో నైను సైతం అంటోంది డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం కె.ఏనుగుపల్లికి చెందిన మహి అడబాల. ఇంధన పొదుపు, ప్లాస్టిక్ నిషేధం, కాలుష్య నివారణపై అలుపెరగని పోరాటం చేస్తోందీ యువ కిశోరం.

పి.గన్నవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా పెద్దాపురంలోని జవహర్ నవోదయ విద్యాలయలో ఇంటర్మీడియట్ చదువుతున్న మహి గత ఎనిమిదేళ్లుగా అనేక అంశాలపై అవగాహన కల్పిస్తోంది. మొక్కలు నాటడం, సీడ్ బాల్స్ ద్వారా చెట్లను పెంచడం, విద్యుత్, పెట్రోలు, డీజిల్‌లను పొదుపుగా వాడుకోవడం ద్వారా కాలుష్యం తగ్గించుకోవడంపై చైతన్యవంతం చేస్తోంది. పునరుత్పాదక శక్తులైన సోలార్, వింగ్ ఎనర్జీలకు ప్రాధానమివ్వాలంటోంది. ప్రధానమంత్రి సూర్య ఘర్ పథకం గురించి సహచర విద్యార్థులకు, ప్రజానీకానికి అవగాహన కల్పిస్తోంది. ఇళ్ల ఆవరణల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవడం ద్వారా భూగర్భ జలాలను పెంచుకోవచ్చని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్‌ను నిషేధించి గుడ్డ సంచులను ఉపయోగించాలంటూ వివిధ వేదికలతో పాటు వీడియోల ద్వారా వివరిస్తోంది.

- ఇంధన వనరుల పొదుపుపై చిత్రలేఖనం ద్వారా అవగాహన కల్పించినందుకు 2018లో ఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో అప్పటి లోక్‌సభ స్పీకర్ సుమిత్రా మహజన్ నుంచి జాతీయ అవార్డు అందుకుంది.
- విద్యుత్ పొదుపుపై అవగాహన కల్పించినందుకు 2021లో ఎన్టీపీసీ టాటా పవర్ నుంచి 'చేంజ్‌మేకర్ ఆఫ్ ది ఇయర్' అవార్డు అందుకుంది.



మహిని అభినందిస్తున్న లోక్‌సభ మాజీ స్పీకర్ సుమిత్రా మహాజన్

- 2022లో మినిస్ట్రీ ఆఫ్ పవర్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ఏపీఎస్ఈసీఎం సంయుక్తంగా విజయవాడ తుమ్మలపల్లి కళా క్షేత్రంలో స్పెషల్ అచీవ్‌మెంట్ అవార్డుతో సత్కరించారు.
- ఆగస్టు 15, రిపబ్లిక్‌డే నాడు కలెక్టర్ నుంచి అవార్డులు అందుకుంది.
- ప్రకృతిని మనం ప్రేమిస్తే.. అది మనల్ని కాపాడుతుందని మహి సందేశమిస్తోంది.



ఎన్టీపీసీ జీజీఎం రాజేష్‌కుమార్‌సిన్హా నుంచి అవార్డు అందుకుంటున్న మహి

మహిళలకు ఆత్మవిశ్వాసం అవసరం

- తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ ప్రశాంతి
- నన్నయ వర్సిటీలో ముగిసిన నారీఫెస్ట్



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి, (ఇన్‌సెట్లో) మహిళా ఉద్యోగులతో కలెక్టర్, వీసీ ప్రసన్నశ్రీ

దివాన్‌చెరువు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళలకు ఆత్మవిశ్వాసం అవసరమని తూర్పుగోదావరి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా దివాన్‌చెరువులోని ఆదికవి నన్నయ విశ్వవిద్యాలయంలో మూడు రోజులుగా జరుగుతున్న నారీఫెస్ట్ గురువారంతో ముగిసింది. సభకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా విచ్చేసి మాట్లాడుతూ మహిళల హక్కుల కోసం సంఘసంస్కర్త కందుకూరి వీరేశలింగం చేసిన కృషిని వివరించారు. సమానత్వపు హక్కును అలవాటు చేసుకోవడం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగడం నేర్చుకోవాలని సూచించారు. వర్శిటీకి మహిళా వీసీగా ప్రసన్నశ్రీ ఉండడం ఆనందదాయకమన్నారు. మరో అతిథి, వీసీ ప్రసన్నశ్రీ మాట్లాడుతూ లింగ సమానత్వం వైపు వేగంగా, మరింత ప్రభావ వంతంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం అతిథులను సన్మానించి జ్ఞాపికలను అందజేశారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య జి.సుధాకర్, ఖాదీ, గ్రామీణ పరిశ్రమల అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ పద్మ విశ్వనాథుల, సెంట్రల్ జైలు డీఎస్పీ వసంతకుమారి, నన్నయ వర్శిటీ ఉమెన్‌సెల్ కోఆర్డినేటర్ పి.ఉమామహేశ్వరిదేవి, తహశీల్దార్ జీఏఎస్ లక్ష్మీదేవి, జిల్లా ప్రభుత్వాసుపత్రి పిల్లల వైద్యురాలు ఇంద్రజ పాల్గొన్నారు. విద్యార్థినుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.

అన్నపూర్ణకు ఉత్తమ మహిళా రైతు పురస్కారం



ఎన్జీరంగా వర్సిటీ వీసీ డాక్టర్ ఆర్.శారదాలక్ష్మి నుంచి అవార్డు అందుకుంటున్న అన్నపూర్ణ

కోరుకొండ, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో భాగంగా ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం (గుంటూరులో) గురువారం జరిగిన కార్యక్రమంలో తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నిడిగట్లకి చెందిన మహిళా రైతు వేమగిరి అన్నపూర్ణకు ఉత్తమ మహిళా రైతుపురస్కారం లభించింది. జిల్లా ఏరువాకకేంద్రం కో ఆర్డినేటర్ చల్లా వెంకట నరసింహరావు, ఆర్.శారదాలక్ష్మి దేవి చేతులమీదుగా విశ్వవిద్యాలయ అధికారుల సమక్షంలో అన్నపూర్ణను సత్కరించి, ప్రశంసాపత్రం, నగదు అందజేశారు. అన్నపూర్ణ నిడిగట్లలో ప్రకృతి వ్యవసాయం, వర్మీ కంపోస్టు తయారీ, సేంద్రియ వ్యవసాయం వంటి కార్యక్రమాలను ముమ్మరంగా చేస్తోంది. ఏరువాక కేంద్ర శాస్త్రవేత్తలు అందించే నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుని నాణ్యమైన, స్థిరమైన పంట దిగుబడులు పొందుతూ జిల్లాలోని రైతులకు ఆదర్శంగా నిలిచారు. ఆమె కృషిని గుర్తించి రాష్ట్రస్థాయి మహిళా రైతు అవార్డుకు ఏరువాక కేంద్రం తరుపున ప్రతిపాదనచేశారు. తదనుగుణంగా విశ్వ విద్యాలయ అధికారులు అన్నపూర్ణను ఉత్తమ రైతుగా ఎంపిక చేశారు. రాష్ట్ర స్థాయి ఉత్తమ మహిళా రైతుగా ఎంపికైన అన్నపూర్ణను శాస్త్రవేత్తలు, వ్యవసాయశాఖ అధికారులు అభినందించారు.

e-మహిళ





ఈ-కామర్స్ రంగంలోకి డ్వాక్రా సంఘాల ప్రవేశం

ఆన్‌లైన్‌లో 922 ఉత్పత్తుల వివరాలు

ఇప్పటికే 80 మంది ఎంటర్‌ప్రెన్యూర్లుగా నమోదు

దిగ్గజ కంపెనీలతో ప్రభుత్వం ఒప్పందం

మహిళల స్వయం సాధికారతే లక్ష్యంగా పురుడు పోసుకున్న డ్వాక్రా సంఘాలు దినదిన ప్రవర్ధమానమయ్యాయి. వేల సంఖ్యలో గ్రూపులు, లక్షల్లో సభ్యులుగా మహిళలు స్థానిక వ్యాపారాలతో ఎందరికో ఆదర్శంగా నిలుస్తున్నారు. బ్యాంకులు అందించే రుణాలతో డ్వాక్రా సంఘాలు వారి ఆలోచనలకు తగినట్టు రకరకాల వస్తువులను తయారుచేసి ఎప్పటి నుంచో విక్రయిస్తున్నారు.

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మెప్మా పరిధిలోని ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలోని మున్సిపల్ కార్పొరేషన్లు, మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో స్వయం సహాయక సంఘాలు దాదాపు 922 రకాలు, కాకినాడ జిల్లా డీఆర్డీఏ పరిధిలోని స్వయం సహాయక సంఘాలు 897 రకాలు ఉత్పత్తి చేస్తున్నాయి. వీటిలో అధిక శాతం చేతివృత్తులే. ఆధునికంగా ఎంతో నాణ్యతతో కూడిన ఆయా వస్తువుల అమ్మకాలకు సరైన వేదిక లేదు. దీంతో డ్వాక్రా మహిళలు నష్టాలు చవిచూస్తున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో డ్వాక్రా గ్రూపులకు కానీ, వారు తయారుచేసిన వస్తువులకు కానీ ఆదరణ కల్పించే కనీస చర్యలు లేవు. ప్రోత్సాహం, ఆదరణ లేకపోవడం... మరోవైపు విక్రయాలు లేక నష్టాలతో డ్వాక్రా గ్రూపు మహిళలు అయోమయంలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక చంద్రబాబు మానస పుత్రిక అయిన డ్వాక్రా గ్రూపులపై ప్రత్యేక దృష్టి సారించింది. వారి ఉత్పత్తుల అమ్మకాన్ని విస్తృతపరచడం ద్వారా మహిళలు మరింత ఆర్థిక స్థిరత్వం సాధించాలని లక్ష్యం పెట్టుకుంది.

ఈ క్రమంలో మెప్మా, డీఆర్డీఏ పరిధిలోని డ్వాక్రా మహిళలను ఎంటర్‌ప్రెన్యూర్లుగా తీర్చిదిద్దడానికి ఉన్న అన్ని అవకాశాలపై కసరత్తు చేసింది. ఇందులో భాగంగా డ్వాక్రా ఉత్పత్తులను ఆన్‌లైన్ ప్లాట్‌ఫామ్‌లోకి తీసుకురావడం ద్వారా అమ్మకాల విస్తృతిని పెంచడంతో పాటు పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని నిర్ణయించింది. ప్రభుత్వం పరిశ్రమల శాఖ ద్వారా ఓపెన్ నెట్‌వర్క్ డిజిటల్‌తో ఒప్పందం కుదుర్చుకుంది. తొలి దశలో భాగంగా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా 80 మంది డ్వాక్రా మహిళలను, డీఆర్డీఏ పరిధిలోని 524 మంది డ్వాక్రా మహిళలను ఆన్‌లైన్‌లో ఎంటర్‌ప్రెన్యూర్లుగా రిజిస్టర్ చేసే ప్రక్రియను దశలవారీగా చేపట్టారు. అందరినీ ఈ-కామర్స్ గొడుగు కిందకు తెస్తామని అధికారులు చెప్తున్నారు. ఇందుకు సంబంధించి డ్వాక్రా సంఘాలకు అవగాహన సదస్సులు కూడా నిర్వహించారు.

డ్వాక్రా ఉత్పత్తులకు సంబంధించి ఆన్‌లైన్‌లో అమ్మకాలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఆయా జిల్లాల్లోని సీఎంఎంలు, సీవోలు, డీఆర్డీఏ నుంచి వీవోఏలు ఒక్కో గ్రామ సమాఖ్య ద్వారా కనీసం నాలుగు ఉత్పత్తులను ఓఎన్‌డీసీ వెబ్‌సైట్‌లోని మైస్టోర్‌లో అప్‌లోడ్ చేస్తున్నారు. ఇప్పటికే మెప్మా, డీఆర్డీఏ నుంచి సుమారు 1,801 ఉత్పత్తులను ఆన్‌లైన్‌లో పెట్టారు. చిరుధాన్యాలతో తయారుచేసిన వస్తువులు, పచ్చళ్లు, ఇంటి అవసరాలకు పనికొచ్చే సామగ్రి, ఇత్తడి వస్తువులు, చేతి అలంకరణలతో పాటు మరెన్నో ఉత్పత్తులను ఓఎన్‌డీసీ పోర్టల్‌లో ఉంచారు. ఈ వేదిక ద్వారా డ్వాక్రా ఉత్పత్తులను బుక్ చేసుకునే వినియోగదారులపై అదనపు భారం పడకుండా డెలివరీ చార్జీలను ప్రభుత్వమే భరించేలా మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో ఇతర ఆన్‌లైన్ ప్లాట్‌ఫారాలతో పోల్చుకుంటే చౌకగా వస్తువులు దొరికే వీలున్నందున భవిష్యత్తులో పెద్ద ఎత్తున డ్వాక్రా ఉత్పత్తులు ఆన్‌లైన్‌లో విక్రయాలు జరగడం ఖాయమనే ఆశాభావాన్ని ప్రభుత్వం వ్యక్తం చేస్తోంది. ఈ ప్రక్రియపై ప్రజల్లో ప్రచారం కల్పించాల్సి ఉంది. దిగ్గజ కంపెనీల ఉత్పత్తులన్నీ బ్రాండ్‌ను ప్రమోట్ చేసుకుంటూ పెద్ద ఎత్తున ఆన్‌లైన్ వాటా చేజిక్కించుకున్నాయి. ఓ అంచనా ప్రకారం ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ఆన్‌లైన్ వేదికలపై ఇంటి అవసరాలకు ఉపయోగపడే సామగ్రిపై రోజుకు జరిగే వ్యాపారం అక్షరాలా రూ.4 నుంచి రూ.5కోట్లుగా లెక్క తేల్చారు.



బ్యాగ్‌లు తయారు చేస్తున్న డ్వాక్రా మహిళలు



మెప్మా పరిధిలో జిల్లాల వారీగా ఇలా...

కాకినాడ జిల్లాలో 12,834 గ్రామైక్య సంఘాల్లో 1,41,174 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. తూర్పు గోదావరి జిల్లాలో 7820 సంఘాలకు 85,398 మంది, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లాలో 3,699 సంఘాల్లో 40,484 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు.

డీఆర్డీఏ పరిధిలో..

కాకినాడ జిల్లాలో 1,125 సంఘాల్లో 39,500 మంది మహిళలు సభ్యులుగా ఉన్నారు. ఆయా గ్రామైక్య సంఘాల నుంచి ఆసక్తితో పాటు ప్రాథమికంగా ఆన్‌లైన్‌లపై అవగాహన కలిగిన వారిని ఎంపిక చేసి ఎంటర్‌ప్రెన్యూర్లుగా మెప్మా, డీఆర్డీఏ రిజిస్ట్రేషన్ చేసింది. ఒక్క కాకినాడ జిల్లాలోనే వీరి సంఖ్య 560గా ఉంది. ఇప్పటికే ఆన్‌లైన్ వేదికగా జరిగిన లావాదేవీల మొత్తం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా చూస్తే అనుకున్న దానికంటే బాగా ఉన్నట్టు యంత్రాంగం చెప్తోంది. ఎన్నో వ్యయప్రయాసలకోర్చి నాణ్యతతో ఉత్పత్తులు తయారుచేస్తున్నా మార్కెటింగ్ అవకాశాలు లేక ఇబ్బందిపడిన తమకు కూటమి ప్రభుత్వం తీసుకున్న స్మార్ట్ నిర్ణయంతో లబ్ధి చేకూరనుందని డ్వాక్రా మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

ఉల్లాసంగా... ఉత్సాహంగా

- రెండోరోజూ కొనసాగిన మహిళా ఉద్యోగుల క్రీడా పోటీలు
- కాకినాడ జిల్లా ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో, రాజమహేంద్రవరంలో నిర్వహణ



కాకినాడ: త్రోబాల్ ఆడుతున్న మహిళా ఉద్యోగిని



కాకినాడ : జావెలిన్‌త్రోలో ...





కాకినాడ: పోటీలకు హాజరైన మహిళా ఉద్యోగులు





రాజమండ్రి : రాజమండ్రిలో ఆటల పోటీల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కాకినాడ జిల్లా ఏపీఎన్జీవో అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆటల పోటీలు నిర్వహించారు. కాకినాడలోని జిల్లా క్రీడా మైదానంలో రెండోరోజు గురువారమూ మహిళా ఉద్యోగులు క్రీడాపోటీల్లో పాల్గొన్నారు. ఉల్లాసంగా... ఉత్సాహంగా పోటీలు జరిగాయి. త్రోబాల్, జాయిలిన్‌త్రో, పాటలపోటీలు, షటిల్ బ్యాడ్మింటన్, లెమెన్ అండ్ స్పూన్, మ్యూజికల్ ఛైర్ పోటీలు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎంతో ఉత్కంఠ రేకెత్తించాయి. కార్యక్రమంలో ఏపీఎ న్జీవో అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు రామ్మోహన్‌రావు, జిల్లా కార్యదర్శి వెంకటకృష్ణ, డీఎస్‌డీవో శ్రీనివాసకుమార్, హాకీ కోచ్ రవిరాజు, తదితరులు పాల్గొన్నారు.


రాజమహేంద్రవరం అర్బన్: ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ మహిళా ఉద్యోగుల విభాగం ఆధ్వర్యంలో గురువారం రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల క్రీడా మైదానంలో ఆటల పోటీలు నిర్వహించారు. కబడ్డీ, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్, టెన్నీకాయిట్, స్పీడ్ బాల్, రన్నింగ్, లెమన్ అండ్ స్పూన్, త్రెడ్ అండ్ నీడిల్ , తదితర క్రీడలు జరిగాయి. జిల్లాలోని వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉద్యోగినులు పాల్గొన్నారు. ఏపీజీఈఏ మహిళా విభాగం నాయకులు సీహెచ్‌వీ లక్ష్మి మాట్లాడుతూ మహిళా ఉద్యోగినిల సమస్యల పరిష్కారానికి సంఘం తమవంతు సహకారం అందిస్తోందన్నారు. మహిళా విభాగం నాయకులు అంజలిశ్రీ, సుజాత, లక్ష్మి, హైమావతి ఆయా విభాగాల మహిళా టీమ్స్‌కు నాయకత్వం వహించారు. కాగా ఎనిమిదో తేదీన రాజమహేంద్రవరం ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలోని సెమినార్ హాలులో సాయంత్రం నాలుగు గంటలకు మహిళా దినోత్సవ సభను నిర్వహించనున్నామని నిర్వాహకులు తెలిపారు.

కలెక్టరేట్ ఎదుట కట్లపాము కలకలం



ఇంజన్ పార్ట్‌లో దూరిన పాము

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : కాకినాడ కలెక్టరేట్ ఎదురుగా ఉన్న రెవెన్యూ భవన్ దుకాణాల వద్ద గురువారం కట్లపాము కలకలం సృష్టించింది. పార్కింగ్ చేసిన ద్విచక్ర వాహనంలోకి దూరడంతో వాహనదారుడు బెంబేలెత్తిపోయాడు. దీంతో ఒక్కొక్క పార్ట్‌ను తీసి చాకచక్యంగా బయటకు తీశారు. అనంతరం జనావాసాలకు దూరంగా విడిచిపెట్టడంతో స్థానికులు ఊపిరిపీల్చుకున్నారు.



బైకు పార్ట్ మధ్యలో ఇరుక్కుంటూ..



ఇలా చాకచక్యంగా బయటకు...

విషాద జర్నీ..!

జీవ నోపాధికి తమ స్వగ్రామాలను విడిచి మహానగ రానికి వెళ్లారు. వారంతా తమ స్థాయికి తగిన వృత్తులను చేసుకుంటూ జీవిస్తున్నారు. తమ గ్రా మంలో జాతర జరుగుతుందని కుటుంబ సభ్యు లతో ఆనందంగా గడుపుదామని, బంధువులంద రికి వస్త్రాలు పెడదామని ఆనందించిన ఓ వ్యక్తి తన కుటుంబానికి ఆ కబురు చెప్పి బయలు దే రాడు. మరో మహిళ తమ బంధువుల వివాహా నికి బయలుదేరింది. బంధువులతో చాలా కాలం తర్వాత తమ బంధువులను అందరినీ నీనసీచూడబో తున్నానని ఎంతో సంతోషంతో తమ ప్రయాణా న్ని కొనసాగించారు. తమ గ్రామంలో జరిగే విగ్ర హ ప్రతిష్ఠకార్యక్రమంలో పాల్గొనడానికి సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులను నిర్వర్తిస్తున్న యువతి బ యల్దేరి వస్తోంది. వీరందరి కుటుంబాల్లోని సంతోషాన్ని లారీ రూపంలో మృత్యుదేవత మింగేసింది.


సంఘటనా స్థలంలో రోడ్డుపై పడ్డ గాజుముక్కలతో భయంకరంగా ఉన్న దృశ్యం

» టైరు పంచరై రోడ్డుపై ఆగిపోయిన లారీ » లారీని వెనుక నుంచి ఢీకొన్న ప్రైవేటు ట్రావెల్ బస్సు » బస్సు డ్రైవర్‌తో సహా ముగ్గురు ప్రయాణికుల మృతి » 21 మందికి తీవ్ర గాయాలు » హైదరాబాద్ నుంచి స్వస్థలాలకు వస్తుండగా ప్రమాదం

ఏలూరు క్రైం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : హైద రాబాద్ నుంచి కాకినాడకు రమణ ట్రావెల్స్ బస్సు బుధవారం రాత్రి 34 మంది ప్రయాణికు లతో బయలుదేరింది. ఏలూరు సమీపంలోని చొదిమెళ్ల వద్ద జాతీయ రహదారిపై విజయవాడ నుంచి రాజమండ్రి వైపు వెళ్తున్న లారీ టైర్లు పేలిపోవడంతో రోడ్డుపై నిలిపివేశారు. హైవే పెట్రోలింగ్ వాహనాలు ఆలారీ సమీపంలో హె చ్చరిక రేడియం స్టిక్కర్‌బోర్డులు ఏర్పాటు చేయా ల్సి ఉన్నా అసలు పెట్రోలింగ్ వారు కాన రాలే దు. దీంతో ఆ లారీని అక్కడే ఉంచి డ్రైవర్, క్లీనర్ అక్కడ ఉంచి పక్కనే ఉన్న డివైడర్ వద్దకు వెళ్లి నిద్రించారు.రమణ ట్రావెల్ బస్సుకు ముందు వెళ్తున్న మరో బస్సు డ్రైవర్ లారీని గమనించి ఒకసారిగా కుడివైపునకు వెళ్లి ఆ లారీని తప్పిం చి ముందుకెళ్లిపోయాడు. అయితే ఆబస్సు వెనుకే వస్తున్న రమణ ట్రావెల్ బస్సు డ్రైవర్ లారీని తప్పించలేక వేగంగా ఢీ కొనడంతో బస్సు బోల్తా కొట్టింది. ఈప్రమాదంలో ప్రైవేటు బస్సు డ్రైవర్ తో పాటు ముగ్గురు ప్రయాణికులు మృతి చెంద గా మరో 21మంది తీవ్రంగా గాయపడ్డారు. క్షత గాత్రులను ఏలూరు ప్రభుత్వాస్పత్రికి అం బులె న్సులో హైవే పెట్రోలింగ్ టీమ్ తరలించారు.

జాతరకు వస్తూ..

భీమడోలులోని గుర్రాల చెరువునకు చెందిన బొంతు భీమేశ్వరరావు (43)కు భార్య వెంకటల క్ష్మి, కుమారుడు పార్థసారథి విజయవాడ చైతన్య జూనియర్ కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలు రాస్తున్నాడు. కుమార్తె జేష్టవి 9వ తరగతి చదువుతోంది. భీమేశ్వరరావు హైదరాబాద్‌లో పెయింటింగ్ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. తమ గ్రా మంలో ఈనెల 9వతేదీ నుంచి జాతర ఉండడ ంతో గ్రామానికి రావాలని బంధువులకు ఫోన్లు చేసి ఆహ్వానించారు. అందరికీ నూతన వస్త్రాలు పెట్టాలని ఆ కుటుంబ సభ్యులు భావించారు. హైదరా బాద్‌లో బయలుదేరిన భీమేశ్వరరావు గత రెండు నెలల నుంచి కష్టపడిన సొమ్మును తన బ్యాగ్‌లో పెట్టుకుని బయలుదేరుతూ తన కుమార్తెతో మూడుసార్లు ఫోన్‌లో మాట్లాడాడు. కుమార్తెకు ఇష్టమైన కేక్‌ను హైదరాబాద్ నుంచి తీసుకొస్తున్నానని చెప్పాడు. తండ్రి రాక కోసం గురువారం ఉదయం నుంచే ఎదురు చూస్తు న్నారు. ఎన్నిసార్లు ఫోన్ చేసినా స్పందన లేదు. చివరకు పోలీసులు ఫోన్‌చేసి ఆస్పత్రికి రావాలని చెప్పడంతో అక్కడకు చేరుకున్న వారు భీమేశ్వర రావు మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయారు. ఆ కుటుంబానికి ఇంటి పెద్ద కోల్పోవడంతో కుటుం బం మొత్తం దిక్కుతోచని పరిస్థితిలో ఉండి పోయింది.

బంధువుల ఇంట్లో పెళ్లికి వస్తూ..

కాకినాడజిల్లా కాజులూరు మండలం కాలావా రిపేట పల్లిపాలానికి చెందిన జుత్తిగ భవాని (38)కి భర్త చిన అప్పారావు, ఇద్దరు కుమారులు ఉన్నారు. పెద్ద కుమారుడు ఇంజనీరింగ్ చదువు తుండగా, చిన్న కుమారుడు ఇంటర్మీడియట్ చదువుతు న్నాడు. కొంతకాలం నుంచి హైదరా బాద్‌లోనే ఉంటున్నారు. బంధువుల ఇంట్లో వివాహం జరుగుతుందని ఆ వివాహానికి భవాని హాజరయ్యే నిమిత్తం బయలుదేరి వస్తూ మార్గమధ్యలో మృత్యువాత పడింది.

విగ్రహ ప్రతిష్ఠకు వస్తూ....

కాకినాడ జిల్లా జగ్గంపేట మండలం కాట్రావ పల్లికి చెందిన మటపర్తి భవాని (23) హైదరా బాద్‌లోని టీసీఎల్ కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ గా పనిచేస్తోంది. ఆమె తండ్రి రైతు. తల్లి గృహి ణి. సోదరుడు డిగ్రీ చదువుతున్నాడు. తమ గ్రా మంలో విగ్ర ప్రతిష్ఠ కార్యక్రమానికి హాజరయ్యే నిమిత్తం హైదరాబాద్ నుంచి బయలుదేరి బస్సులో వస్తూ మార్గమధ్యలోనే మృత్యువాత పడింది. ఆమె తండ్రి రాజు ఆస్పత్రికి చేరుకుని కుమార్తె మృతదేహాన్ని చూసి తల్లడిల్లిపోయాడు.

● రమణ ట్రావెల్ బస్సు డ్రైవర్ కాకినాడకు చెందిన ముంగంటి మధుసూదన్ (38) కూడా మృత్యువాత పడ్డాడు. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతను ఏలూరు ప్రభుత్వా స్పత్రిలో కొట్టుమిట్టాడుతూ కొద్ది సేపటిలోనే మృత్యువాత పడ్డాడు. అయితే అతని పూర్తి వివరాలు తెలి యాల్సి ఉంది. అయితే రమణ ట్రావెల్స్‌కు చెందిన వారు ఒక్కరు కూడా రాకపోవడం గమనార్హం. వారుకు సంబంధించిన సెల్‌ఫోన్లు అన్ని స్విచ్ ఆఫ్ చేశారు.

● క్షతగాత్రులు వీరే..

ప్రమాదంలో 21 మంది తీవ్ర గాయాల య్యారు. వీరిలో ముగ్గురు పిల్లలు, తొమ్మిది మంది మహిళలు ఉన్నారు. కోలా సురేఖ, కోలా రాజబాబు, కోలా లిఖిత, పనమనీడి ఆదిలక్ష్మి, మద్దాల కీర్తి, మాచర్ల సుజాత, మండపాక బాలాజీ, మండపాక శ్రీదేవి, మండపాక హరిణి, మండపాక శశిరేఖ, ఆర్నాలకంటి శ్రీలక్ష్మి, కోట వేణి, జి.మణికంఠ (క్లీనర్)పువ్వల శ్యామ్‌కుమా ర్, శీలంప్రకాష్, ఎం.ప్రతాప్, పి.అక్కమ్మ, పి.హే మలత, గొణజ విజయ్‌కుమార్, రామిశెట్టి సోమసత్యనారాయణ, టి.రవికుమార్ గాయాల పాలయ్యారు.

హైవే పెట్రోలింగ్ వైఫల్యం ప్రమాదానికి కారణం

16వ నెంబర్ జాతీయ రహదారి మెయింటినె న్సును నిర్వహించే సంస్థ జాతీయ రహదారి వెంబడి నిరంతరం గస్తీ కొనసాగిస్తూ ఉండాలి. ఎక్కడైనా ఏదైనా వాహనం ఆగిపో యిన వెంట నే అక్కడ తగిన రేడియం స్టిక్కర్లతో కూడిన హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేయాలి. అవసర మైతే ఆ వాహనాన్ని క్రేన్లతో పక్కకు తీయించాలి. టోల్‌గేట్ల వద్ద సొమ్ములు వసూలు చేస్తున్న సంస్థయే ఈ బాధ్యతలను చేపట్టాలి. తూతూ మంత్రంగా రహదారిపై పెట్రోలింగ్ పె ట్టారు. వాస్తవానికి పది కిలోమీటర్లు ఒక పెట్రోలింగ్ వాహనం ఉండాల్సి ఉండగా ఏకంగా 30 కిలోమీ టర్లకు ఒక వాహనాన్ని నామమాత్రంగానే పెట్టా రు. వీరు కూడా టోల్‌గేటు వద్దో ఇతర ప్రాంతంలో వాహనం పెట్టుకుని ఉంటున్నారే తప్ప పెట్రోలింగ్ చేయడం లేదనే విమర్శలు వస్తున్నాయి. తాజాగా చొదిమెళ్ల వద్ద నిలిచిన లారీని హైవే పెట్రోలింగ్ సిబ్బంది సకాలంలో తొలగించినా, అక్కడ తగిన జాగ్రత్తలు తీసుకు న్నా ఈ ప్రమాదం జరిగేది కాదని నిపుణులు చెప్తున్నారు.

బంధువుల ఇంట్లో పెళ్లికి వచ్చి మృత్యువాత


జిత్తుగ భవాని(ఫైల్)

తాళ్లరేవు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా కాజులూరు మం డలం పల్లిపాలెం శివా రు కాలావారిపేటకు చెందిన జిత్తుగ భవాని (38), చిన అప్పారావు భార్యాభర్తలు. వీరి కు మారుడు హర్షకుమార్ వైజాగ్‌లో ఇంజనీరింగ్ చదువుతున్నాడు. మరో కుమా రుడు భాను హైదరాబాద్‌లో ఇంటర్ పరీక్షలు రాస్తున్నాడు. 14 సంవత్సరాల క్రితం బతుకుదెరువు కోసం భార్య, పిల్లలతో అప్పారావు హైదరాబాద్ వచ్చా డు. పనిచేసుకుని జీవిస్తున్నారు. రామచంద్రపు రంలో బంధువుల ఇంట్లో పెళ్లికి భవాని బుధ వారం రాత్రి 9.30 గంటలకు హైదరాబాద్ ఎర్రగడ్డలో బస్సు ఎక్కింది. ఏలూరు వద్ద జరిగిన ప్రమాదంలో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బంధువులు కాలావారిపేటలో భవాని మృతదేహం కోసం ఎదురుచూస్తున్నారు.

ఆలయ ప్రతిష్ఠకు వస్తూ తిరిగిరాని లోకాలకు..


మట్టపర్తి భవాని(ఫైల్)

జగ్గంపేట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): జగ్గంపే ట మండలం కాట్రావు లపల్లి గ్రామానికి చెంది న మట్టపర్తి భవాని (23)గురువారం తెల్లవా రుజామున హైదరాబా ద్ నుంచి కాకినాడ వ స్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సులో ఏలూరు రూర ల్‌లో ఇసుక లారీ ఢీ కొట్టడంతో బస్సు తిరగబ డింది. దీనిలో భాగంగా భవాని ఆ బస్సులో ఉం డటంతో ఆమె మృతి చెందినట్లుగా జగ్గంపేట మండలం కాట్రావులపల్లి గ్రామంలో తల్లిదండ్రు లకు తెలియజేయడంతో వారు ఏలూరు ప్రభు త్వాసుపత్రికి వెళ్లారు. గ్రామంలో శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం చేపట్టి విగ్రహ ప్రతిష్ఠ చేయడంలో భాగంగా కలియుగ దైవం వెంకటే శ్వరస్వామికి సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్న భవా ని పట్టువస్త్రాలు ఇస్తానని మొక్కుకోవడంతో మొక్కు తీర్చుకోవడానికివస్తూ దారిమార్గంలో నే ఆ స్వామివారి సన్నిధికి చేరిందని కాట్రావుల ప ల్లిలో విషాదఛాయలు అలుముకున్నాయి.






మృత దేహాలను సంఘటనా స్థలం నుంచి తరలిస్తున్న ఎస్ఐ దుర్గాప్రసాద్, క్షతగాత్రులను పరామర్శిస్తున్న ఏలూరు జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, మృతి చెందిన డ్రైవర్, ఏలూరు ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

15న జిల్లా పరిషత్ సర్వసభ్య, బడ్జెట్ సమావేశం

కాకినాడ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఈనెల 15న ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం, బడ్జెట్ సమా వేశం నిర్వహిస్తామని జిల్లా పరిషత్ సీఈ వో వీవీఎస్ లక్ష్మణరావు తెలిపారు. పంచా యతీరాజ్ చట్టంలోని నిబంధలకు లోబడి జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం, బడ్జెట్ సమావేశం ఆరోజు ఉదయం 10.30 గంటల నుంచి నిర్వహించ నున్నామని తెలియ జేశారు. ప్రజాప్రతి నిధులు, అధికారులు హాజరుకావాలని సీఈవో కోరారు.

చినజగ్గంపేట పౌల్ట్రీఫారంలో తనిఖీలు

● 27.5 క్వింటాళ్ల రేషన్ బియ్యం స్వాధీనం

గొల్లప్రోలురూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): కాకినాడజిల్లా గొల్లప్రోలు మండలం చినజగ్గం పేటలోని మైత్రి పౌల్ట్రీఫారంలో గురువారం సివిల్‌సప్లైస్ అధికారులు తనిఖీలు నిర్వహిం చారు. 27.50 క్వింటాళ్ల రేషన్‌బియ్యాన్ని స్వా ధీనం చేసుకున్నారు. పౌల్ట్రీ ఫారంలో బుధ వారంరాత్రి తనిఖీలు నిర్వహించిన గొల్ల ప్రోలు తహసీల్దారు సత్యనారాయణ అక్కడ బియ్యం నిల్వలు గుర్తించి వాటిని గదిలో వేసి సీల్ చేశారు. గురువారం వచ్చిన సివిల్‌స ప్లైస్ డిప్యూటీ తహసీల్దారు వి.భారతి ఇతర అధికారులు వాటిని పరిశీలించి రేషన్ బి య్యంగా నిర్ధారించి స్వాధీనం చేసుకున్నారు. 6(ఏ) కింద కేసులు నమోదు చేశారు. అదే విధంగా పౌల్ట్రీఫారమ్ నిర్వాహకుడు అల్లుమ ల్లు కృష్ణపై క్రిమినల్ కేసులు నమోదు చేయా లని డీటీ భారతి గొల్లప్రోలు పోలీసులకు ఫి ర్యాదు చేశారు. స్వాధీనం చేసుకున్న 27.5 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లైస్ స్టాకు పాయింటుకు తరలించారు.

సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి రూ.1.66 లక్షల విరాళం


ఈవో సుబ్బారావుకు విరాళం ఇస్తున్న దాత

అన్నవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): అన్న వరం దేవస్థానంలో నిర్వహిస్తున్న సత్యదేవ నిత్యాన్నదాన పథకానికి గురువారం ఒకదాత రూ 1,66,323 విరాళం ఇచ్చారు. పశ్చిమగోదా వరి జిల్లా నరసాపురం మండ లం రుస్తుం బాడకు చెందిన బి.కృష్ణప్రసాద్ ఈ మొత్తాన్ని ఈవో సుబ్బారావుకు ఇచ్చారు. దాతను ఆయ న అభినందించి వారికి స్వామి వారి ప్రత్యేక దర్శనం, ప్రసాదాలు అందజేశారు. పీఆర్వో కృష్ణారావు తదితరులు ఉన్నారు.

10న ఐటీఐ అభ్యర్థులకు అప్రంటీస్ మేళా

అమలాపురంటౌన్/కాకినాడ కార్పొరేషన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ, కోనసీ మ జిల్లాలోని వివిధ కంపెనీల్లో ఉన్న అ ప్రంటీస్ ఖాళీలను భర్తీచేసేందుకు కాకినా డ ప్రభుత్వ ఐటీఐలో అప్రంటీస్ మే ళా-2025 నిర్వహిస్తున్నట్లు కాకినాడ ఐటీఐ ప్రిన్సిపాల్ ఎంవీజీ వర్మ తెలిపారు. 10వ తేదీ ఉదయం 9 గంటలకు ఐటీఐ పాసైన విద్యార్థులు అప్రంటీస్ మేళాకు హాజరుకా వాలి. ప్రముఖ పరిశ్రమల నుంచి మేనేజ్ మెంట్, సిబ్బంది వచ్చి అప్రంటీస్ ట్రైనీల ను ఇంటర్వ్యూల ద్వారా ఎంపిక చేస్తారన్నా రు. ప్రభుత్వ, ప్రైవేటు ఐటీఐలలో వివిధ ట్రేడ్‌లలో ట్రైనింగ్ పూర్తిచేసుకుని ఎన్సీసీ స ర్టిఫికెట్ కలిగిన విద్యార్థులు ఒరిజినల్ సర్టి ఫికెట్లతో అప్రంటీస్ మేళాకు హాజరుకావా లని తెలిపారు. వివరాలకు సెల్ 8639230775ను సంప్రదించాలని కోరారు.

ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



కె.గంగవరం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మానసిక స్థితి సరిగాలేని వ్యక్తి నిం డు జీవితాన్ని బలితీసు కున్న సంఘటన మండల ంలో జరిగింది. పామర్రు ఎస్.ఐ. ఎస్.కె. జానీ బాషా తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. సుం దరపల్లి గ్రామానికి చెందిన అడపా శ్రీనివాస్(42) ఇటీవల కొన్నిరోజుల నుంచి మానసిక సమస్యతో బాధపడుతున్నాడు. ఈ నేపథ్యంలో బుధవారం ఇంటి వద్ద నుంచి బయటకు వెళ్లి కూళ్ల ఏటిగట్టు వద్ద పొలాల్లోని పాకలో ఉరి వేసుకుని ఆత్మహ త్య చేసుకున్నాడు. శ్రీనివాస్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నా రు. భార్య రమాదేవి ఫిర్యాదుతో కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నామని, శ్రీని వాస్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిర్వహిం చి కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్.ఐ. చెప్పారు.

అగ్నిప్రమాదంలో పొగాకు బేరన్ల దగ్ధం

● వేర్వేరుచోట్ల ఘటనలు
● లబోదిబోమంటున్న రైతు

గండేపల్లి, మార్చి6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ జిల్లా గండేపల్లి మండలంలో రామయ్యమ్మ పాలెం గ్రామంలో గురువారం సాయంత్రం అదే గ్రామానికి చెందిన మైలవరపు వెంకటరావు(పె ద్దకాపు) అనే రైతు పొగాకు బేరన్ అగ్ని ప్రమా దానికి గురై పూర్తిగా కాలిపోయింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం పొగాకు వేడిచేసే సమయంలో ఇనుప జిడ్డుగొట్టం బాగా వేడెక్కి ఎర్రగామారిపోవడంతో పొగాకు ఆకులు రాలి గొట్టంపైపడి ప్రమాదవశాత్తు ఆకులు అంటు కుని మంటలు చెలరేగి లోపల ఉన్న పొగాకు, బేరన్‌లో ఉన్న సామాగ్రి అంతా పూర్తిగా కాలి పోయిందన్నారు. నష్టం సుమారు రూ.5లక్షలు ఉంటుందన్నారు. ప్రమాదం జరిగిన సమయం లో మంటలు అదుపు చేసేందుకు జగ్గంపేట ఫైర్‌స్టేషన్‌కి సమాచారం ఇచ్చారు. వారు వచ్చే లోపు మొత్తం కాలిపోయింది. రైతు పొలాన్ని కౌలుకు తీసుకుని సాగుచేస్తూ జీవనం సాగిస్తు న్నాడని ఇప్పుడు పంట అగ్నిప్రమాదానికి గురై కాలిపోవడంతో ఏం చేయాలో అర్థంకాక లబోది బోమంటున్నాడు. అధికారులు ఆదుకోవాలని బో రున విలపిస్తున్నాడు. కాగా మంటలు చుట్టుప క్కల వ్యాప్తి చెందకుండా అగ్నిమాపక సిబ్బంది అన్ని చర్యలు తీసుకున్నారు.


రామయ్యమ్మపాలెంలో అగ్ని ప్రమాదంలో దగ్ధమవుతున్న పొగాకు బేరన్

వాదాలకుంటలో పొగాకు బేరన్ దగ్ధం

గోపాలపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మం డలంలోని వాదాలకుంట గ్రామానికి చెందిన గెడా కుమారి పొగాకు బేరన్ గురువారం కాలి బూడిదైంది. గ్రామస్థులు తెలిపిన వివరాల మేరకు గెడా కుమారికి చెందిన బేర్న్‌లో గురు వారం 11గంటల సమయంలో ప్రమాదవశాత్తూ మంటలు చెలరేగి బేర్న్‌లో పొగాకు మొత్తం కాలిబూడిదైనట్లు తెలి పారు. సమాచారం తెలుసుకున్న గ్రామస్థులు సంఘటనా స్థలానికి వెళ్లి మంటలు ఆర్పే ప్రయత్నం చేశామన్నారు. అయినప్పటికీ మంటలు అదుపులో లేకపోవడంతో జంగారెడ్డిగూడెం అగ్నిమాపక కేంద్రానికి సమాచారం ఇవ్వగా అగ్నిమాపక అధికారి అబ్రహం తమ సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నట్లు తెలిపారు. అప్పటికే బేర్న్ పూర్తిగా కాలిపోయిందన్నారు. అగ్నిప్రమాదంలో సుమారు రూ.5లక్షలు పొగాకుకు ఆస్తినష్టం వాటిల్లినట్లు జంగారెడ్డిగూడెం అగ్నిమాపక అధికారి అబ్రహం తెలిపారని అన్నారు.


వాదాలకుంటలో కాలుతున్న పొగాకు బేరన్ నుంచి బయటకు వస్తున్న పొగ

జనసేన ఆవిర్భావ సభకు చురుగ్గా ఏర్పాట్లు

● బారికేడింగ్, చదును చేసే పనులు
● పరిశీలించిన కాకినాడ ఎంపీ ఉదయ్

పిఠాపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినా డజిల్లా పిఠాపురం మండలం చిత్రాడ శివారు ఎస్‌బీ వెంచర్స్ ఆవరణలో ఈనెల 14న ని ర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభకు ఏర్పా ట్లు చురుగ్గా జరుగుతున్నాయి. బహిరంగ సభ ప్రాంగణం, సభకు వచ్చే మార్గాలు, స్వాగత ద్వా రాలు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ నేరుగా సభాప్రాంగణానికి వచ్చేందుకు హెలిప్యాడ్ ఏర్పాటు పనులను నిర్వహిస్తున్నారు. కార్యక్ర మాల నిర్వహణ కమిటీ సభ్యులు పర్యవేక్షణలో పనులు జరుగుతున్నాయి, సభా ప్రాంగణాన్ని శుభ్రంచేసి చదును చేస్తున్నారు. గురువారం బారీ కేడింగ్ పనులను ప్రారంభించారు. పనులు జరుగుతున్న తీరుని కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయశ్రీనివాస్ పరిశీలించారు.


సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ తదితరులు

సభకు ఉభయ తెలుగురా ష్ట్రాలతోపాటు దేశ, విదేశాల నుంచి వచ్చే నాయకులు, జనసైనికులు, వీర మహిళలు ఇబ్బ ంది లేకుండా ప్రాంగణానికి చేరుకునేలా ఏర్పాట్లు ఉండాలని సూచించా రు. ఆయన వెంట జనసేన నాయకులు కదారి తమ్మయ్య నాయుడు, సూరవరపు సురేష్, రావు అక్షయ్, దానం లాజర్ బాబు తదితరులు ఉన్నారు. సభా ప్రాంగణంలో ఏర్పాట్లను జనసేన కార్యక్రమాల నిర్వహణ కమిటీ చైర్మన్ కల్యాణం శివ శ్రీనివాసరావు పరి శీలించారు.

కోనసీమలో నందమూరి కుటుంబం సందడి

● ఓ వివాహ వేడుకకు హాజరైన కల్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ భార్య, తల్లి

పి.గన్నవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కోనసీ మ జిల్లాలో సినీ హీరో కల్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ తల్లి, భార్య సందడి చేశారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం మండలం నాగుల్లంక శివారు చాకలిపాలెం కన్వెన్షన్ హాల్‌లో ప్రముఖ పంచాగకర్త, సిద్ధాంతి కారుపర్తి కోటేశ్వ రావు కుమార్తె గాయత్రి వివాహం జరిగింది. దీనికి పలువురు రాజకీయ, సినీ ప్రముఖులు హాజరై సందడి చేశారు. సినీహీరో నందమూరి కళ్యాణ్ రామ్, జూనియర్ ఎన్టీఆర్ తల్లి షాలిని, భార్య లక్ష్మీప్రణతిలతో పలువురు కుటుంబసభ్యులు వివా హ వేడుకకు హాజరై గాయత్రి, అఖిల్‌ను ఆశీర్వ దించారు. నందమూరి కుటుంబీకులతో పలువురు సెల్ఫీలు తీసుకుని సందడి చేశారు. కాసేపటికే వారంతా కళ్యాణమండపం నుంచి వెనుదిరిగారు. కాగా కారుపర్తి కోటేశ్వరావు సిద్ధాంతి జూనియర్ ఎన్టీఆర్ వివాహం జరిపించారు. అప్పటి నుంచి ఆయనకు వారి కుంటుంబంతో సన్నిహిత సంబం ధాలు ఏర్పడ్డాయి. పలుమార్లు కోనసీమ జిల్లాలోని మొగలికుదురులో ఉన్న శివాలయంలో కూడా జూనియర్ ఎన్టీఆర్ కుటుంబసభ్యులు పూజా కార్యక్రమాలు నిర్వహించారని, అదే సాన్నిహిత్యంతో కోటేశ్వరరావు కుమార్తె గాయత్రి వివాహ వేడుకకు హాజరయ్యారని తెలిసింది. అసెంబ్లీ స్పీకర్ అయన్న పాత్రుడు ఈ వివాహానికి హాజరై నూతన వధూవరులు గాయత్రి, అఖిల్‌ను ఆశీర్వదించారు.


గాయిత్రి, అఖిల్ దంపతులను ఆశీర్వదిస్తున్న సినీ హీరో కళ్యాణ్‌రామ్, జూనియర్ ఎన్టీఆర్ తల్లి షాలిని, భార్య ప్రణతి, అసెంబ్లీ స్పీకర్ అయన్నపాత్రుడు

వాడపల్లి వెంకన్న కల్యాణోత్సవాలను విజయవంతం చేయాలి

● వివిధ శాఖల అధికారుల సమీక్షా సమావేశంలో ఆర్డీవో శ్రీకర్



వాడపల్లి వెంకన్న ఆలయంలో కల్యాణోత్సవాలపై సమీక్షిస్తున్న ఆర్డీవో శ్రీకర్

ఆత్రేయపురం, మార్చి6(ఆంధ్రజ్యోతి): వాడ పల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వార్షిక కల్యాణోత్సవా లను విజయవంతంగా నిర్వహించాలని కొత్త పేట ఆర్డీవో పి.శ్రీకర్ పేర్కొన్నారు. గురువారం ఆలయంలోని వివిధ శాఖల అధికారులతో తొలి విడత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఏప్రి ల్ 7 నుంచి 13వరకు జరిగే కల్యాణోత్సవాలకు లక్షలాది మంది యాత్రికులు తరలిరానున్నారు. నోటిఫైడ్ ఫెస్టివల్ కావడంతో వివిధ శాఖల అధికారులు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఏప్రిల్ 8న తీర్థం, రథోత్సవం, కల్యాణోత్సవం సందర్భం గా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా శాఖల వారీగా ఆయన సమీక్షించారు. స్వామివారి ఉత్సవాలలో సుమారు 80 మంది పారిశుధ్య కార్మికులను నియమించి చర్యలు చేపడుతున్న ట్లు డీఎల్పీవో పి.రాజు పేర్కొన్నారు. ఈ ఉత్సవా లకు 120మంది పోలీస్ సిబ్బందిని నియమిస్తు న్నట్లు ఎస్.రాము తెలిపారు. వివిధ డిపోల నుంచి సుమారు 60 బస్సు సర్వీసులు వాడపల్లి నడుపుతామని రావులపాలెం ఆర్టీసీ డీఎం రమణ తెలిపారు. ఆర్‌డబ్ల్యూఎస్, ఆర్ అండ్‌బీ, ఇరిగేషన్, ట్రాన్స్‌కో, అగ్నిమాపక, మత్స్యశాఖ, వైద్యశాఖ తదితర విభాగాలకు చెందిన అధికా రులు స్వామివారి ఉత్సవాలకు చేపట్టే ఏర్పా ట్లపై వివరించారు. రెండవ దఫా నిర్వహించే సమావేశంలో పూర్తిస్థాయిలో చర్చించి ఉత్సవా లను విజయవంతం చేయాలన్నారు. డిప్యూటీ కమిషనర్ నల్లం సూర్యచక్రధరరావు స్వామి వారి ఉత్సవాలకు చేపడుతున్న ఏర్పాట్లను సమావేశంలో వివరించారు. అనంతరం స్వామి వారి కల్యాణం జరిగే ప్రదేశం వాహనాల పా ర్కింగ్ ప్రదేశాలు పుష్కరఘాట్లను పరిశీలించా రు. కార్యక్రమంలో తహశీల్దారు రాజేశ్వరరావు, ఎంపీడీవో వెంకటరామన్, ముదునూరి వెంక ట్రాజు, ఉప సర్పంచ్ బాబురావు పాల్గొన్నారు.

రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి అవార్డు


సర్టిఫికెట్ అందిస్తున్న ఐటీడీఏ పీవో సింహాచలం

రంపచోడవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఏజెన్సీలో రోగు లకు మెరుగైన వైద్యసేవలు అందించినందుకుగానూ కేంద్ర ప్రభుత్వం రంపచోడవరం ఏరి యా ఆసుపత్రికి అవార్డు ప్రక టించిందని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం తెలిపారు. నేష నల్ హెల్త్‌సిస్టం ద్వారా ము స్కాన్ టీం సభ్యులు డాక్టర్ గోపాల్, డాక్టర్ రియాజ్ గత జనవరిలో ఆసు పత్రిని సందర్శించి రోగులకు అందిస్తున్న వైద్య సేవలపై పరిశీలించా రన్నారు. ఈ మేరకు కేంద్ర ప్రభుత్వం ఆసుపత్రికి గుర్తింపు సర్టిఫి కెట్ మంజూరు చేసినట్టు తెలిపారు. కార్యక్ర మంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ శేషారెడ్డి, ఆర్‌ఎం వెంకటఇందిర, వైద్యాధికారులు ఆది లక్ష్మి, క్రాంతి, సుగుణ, ప్రేమ్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

పోలవరం పనులను పరిశీలించిన కాకినాడ కలెక్టర్


లోవ కొత్తూరు వద్ద పోలవరం పనులు పరిశీలిస్తున్న కలెక్టర్

తునిరూరల్, మార్చి 6(ఆంధ్రజ్యోతి): పోలవరం ఎడమ కాలువ నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ సన్ మోహన్ షగిల్ పరిశీలించారు. తుని మండలంలో హంసవరం చేపూరు లోవ కొత్తూరు ప్రాంతాల్లో ఈ పోలవరం పనులను కలెక్టర్ పరిశీలించారు. కుమ్మరిలోవ తాశా ర్రుల్లో ఇటీవల రైతులు చేస్తున్న ఆందోళనపై కలెక్టర్ తహసీల్దార్ ప్రసాద్‌ను ఆరా తీశారు. భూములు కోల్పోయిన రైతులకు భూములు ఇచ్చేం దుకు ప్రభుత్వం హామీ ఇచ్చిన నేప థ్యంలో ప్రభుత్వ భూములు లభ్యతను పరిశీ లించాలని తహసీల్దార్‌ను ఆదేశించారు.

కాకినాడ

• కాకినాడ సిటీ • రూరల్ • పిఠాపురం • పెద్దాపురం

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

సామర్లకోట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణ పరిధిలోని విద్యుత్ సబ్ స్టేషన్‌కు రాయభూపాలపట్నం ఫీడర్ల నుంచి వచ్చే లైన్ల వెంబడి ట్రీ కటింగ్ పనుల నిమిత్తం శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నందున శుక్రవారం ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ శాఖ కార్యనిర్వాహక ఇంజనీరు ఏవీఎస్‌డీఎస్ ప్రభాకర్ తెలిపారు. వేట్లపాలెం, హుస్సేన్‌పురం, జి.మేడపాడు రూరల్ ఫీడర్లతో పాటు రాయ భూపాలపట్నం ఇండస్ట్రియల్ ఫీడర్లకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని చెప్పారు.



ఉత్సవమూర్తుల విగ్రహాలకు పంచామృత విశేష ద్రవ్యాలతో సంప్రోక్షణ చేస్తున్న వేదపండితులు

వైభవంగా ప్రారంభమైన మహా కుంభ సంప్రోక్షణ

సర్పవరం జంక్షన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): కాకినాడ రూరల్ మండలంలోని సర్పవరంలో హనుమ, లక్ష్మణ సమేత శ్రీసీతారామచంద్ర స్వామి జీర్ణోద్ధరణ మహోత్సవాన్ని బుధవారం వైభవంగా నిర్వహించారు. జీర్ణోద్ధరణ మహా కుంభ సంప్రోక్షణను భీమవరం త్రిదండి రామ చంద్ర జీయరు స్వామి, గోవింద జీయరు, త్రి దండి అహోబిల రామానుజజీయరుస్వామి ప్రారంభించారు. మంత్రోచ్చారణల నడుమ ఉత్సవమూర్తుల విగ్రహాలకు పలు రకాల పంచామృత, విశేష ద్రవ్యాలతో ప్రత్యేక అభి షేకం నిర్వహించారు. భగవదనుజ్ఞ, శాంతి పాఠం, విశ్వక్సేనారాధన, పుణ్యాహవాచనం, గోపూజ, విశ్వక్సేన ఇష్టి, పూర్ణాహుతి, సుందర కాండ పారాయణం, నివేదన, మంగళశాసనం నిర్వహించారు. లోకశాంతి కోసం ప్రత్యేక హోమం జరిపారు. త్రిదండి రామచంద్రరామా నుజ జీయర్ స్వామి భక్తులకు అనుగ్రహభాషణ చేశారు. సుమారు 160 సంవ త్సరాలకు పైగా శ్రీమాన్ పురాణం వెంకటాచా ర్యులు కుటుంబం శ్రీరాములసేవలో తరిస్తున్నా రన్నారు. శుక్రవారం చినజీయరు స్వామి ఆధ్వర్యంలో విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవాలు జరుగుతాయని ఆలయ ధర్మకర్త వెంకటాచా ర్యులు తెలిపారు. కార్యక్రమంలో అధిక సం ఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఎంఎల్‌హెచ్‌పీల ఆందోళన

జీజీహెచ్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అధికారులు అవమానక రంగా మాట్లాడి ఓ ఎంఎల్‌హెచ్‌పీని పరో క్షంగా ప్రేరేపించి ఆత్మహత్యాయత్నానికి పాల్పడే విధంగా చేసినందుకు నిరసనగా గురువారం ఏపీ సీహెచ్‌వోస్ అసోసియేష న్ ఆధ్వర్యంలో బాధితురాలితో కలిసి డీఎంహెచ్‌వో కార్యాలయ ప్రాంగణంలో ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే.... పెద్దాడ పీహెచ్‌సీ పరిధిలోని పెదపూడి-1 సబ్ సెంటర్లో ఎంఎల్‌హెచ్‌పీగా విధులు నిర్వర్తి స్తున్న సునీతను మెడికల్ ఆఫీసర్లు డాక్టర్లు ప్రత్యూష, డాక్టర్ సురేఖతో పాటు ప్రమోటెడ్ సీహెచ్‌వో శారదమ్మ కలిసి పనిలో అదనపు భారం మోపడమే కాకుండా నీది తుమ్మితే ఊడిపోయే ఉద్యోగమంటూ హేళన చేసి అవ మానించారని బాధితురాలు వాపోయింది. ఈ నేపథ్యంలో సునీత బుధవారం రైలు కిందపడి ఆత్మహత్యాయత్నానికి పాల్పడేందుకు వెళ్తుం డగా పోలీసులు ఆమెను రక్షించారు. ఒకటిన్నర సంవత్సరాలుగా ఏఎన్ఎం లేకపోయినా ఆ పని కూడా సునీతతోనే చేయిస్తూ వేధించడం శోచ నీయమని అసోసియేషన్ వాపోయింది. బాధి తురాలు సునీతకు న్యాయం చేసి అధికారులపై చర్యలు తీసుకోవాలని డీఎంహెచ్‌వో డాక్టర్ జె.నరసింహనాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఆందోళనలో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షురాలు సిరిపురపు నిస్సీ ప్రియాంక, రాష్ట్ర సమన్వయకర్త ప్రమోద్, అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు అనురాధ, పల్నాడు జిల్లా అధ్యక్షుడు పులి ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.



డీఎంహెచ్‌వో కార్యాలయం ఎదుట బైఠాయించి ఆందోళన చేస్తున్న ఎంఎల్‌హెచ్‌పీలు

‘లేపాక్షి’లో అందుబాటు ధరల్లో బొమ్మలు

కాకినాడ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఉగాది, రంజాన్ పండుగల సందర్భంగా వార్షిక క్లియరెన్స్‌లో భాగంగా ప్రత్యేక డిస్కౌంట్లతో కాకినాడ నాగమల్లితోట సెంటర్లోని లేపాక్షి షోరూమ్‌లో అందమైన బొమ్మలు అందుబాటులో ఉంచారు. వినియోగ దారులు కొనుగోలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వ సంస్థ లేపాక్షి హ్యాండ్ క్రాఫ్ట్ అమ్మకాలు ప్రారంభించిందని లేపాక్షి మేనేజరు జివమౌనిక తెలిపారు. కాకినాడలోని షోరూమ్‌లో హస్తకళ వస్తువులు, చేనేత వస్త్రాలపై 10 నుంచి 50 శాతం తగ్గింపు ధరలతో కళాకృ తులు కొనుగోలు చేసేందుకు వచ్చిన ఈ అవకాశాన్ని వినియోగదారులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొండపల్లి, ఏటికొప్పాక, ఉడ్ కార్వింగ్ కళారూపాలు, చేనేత, కళంకారీ వస్త్రాలపై ప్రత్యేక తగ్గింపు ధరలతో కొనుగోలు చేసేందుకు అవకాశం కల్పిస్తున్నామన్నారు. ఏపీహెచ్‌డీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.విశ్వం ఆదేశాలతో ప్రత్యేక కలెక్షన్లతో ఈ క్లియరెన్స్ సేల్ వినియోగదారులకు ఒక మంచి షాపింగ్ అనుభూతి కలిగిస్తుందన్నారు. ఈ నెల 31 వరకు తగ్గింపు ధరలతో విక్రయాలు ఉంటా యని తెలిపారు. కళారాధకులు, వినియోగదా రుల అభిరుచులకు అనుగుణంగా ప్రతి కళాకృతి ఆకట్టుకునేలా ఉంటుందన్నారు.



లేపాక్షిలో అమ్మకానికి ఉంచిన బొమ్మలు

గడియార స్తంభం పనులు వేగవంతం చేయాలి

సామర్లకోట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సామర్లకోట-పెద్దాపురం ప్రధాన రహదారి సుందరీకరణ పనుల్లో భాగంగా సామర్లకోట రింగ్ సెంటర్ వద్ద నిర్మిస్తున్న గడియార స్తంభం పనులను నాణ్యతాప్రమాణాలతో వేగవంతం చేయాలని కమిషనరు శ్రీవిద్య మున్సిపల్ ఇంజనీరింగ్ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు. గురువారం సా యంత్రం ఆమె గడియార స్తంభం వద్ద గ్రానైట్ ఫిక్సింగ్ పనులను పర్యవేక్షించారు. మరో వారంలో పూర్తిచేసి ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని ఆదేశించారు.

రేపటి నుంచి మహిళలకు ఉచిత కంటి పరీక్షలు

కాకినాడ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఈ నెల 8 నుంచి 12వ తేదీ వరకు కాకినాడ టుటౌన్ నూకాలమ్మ గుడి దగ్గర గల వాసన్ కంటి ఆసుపత్రిలో మహిళలకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహిస్తా మని బ్రాంచి మేనేజరు స్వామి వందనం తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కంటి శుక్లం, కంటి నరం, రెటీనా, గ్లకోమాలకు నిపుణులైన వైద్యులు కంటి వైద్య సేవలు అందిస్తామన్నారు. కంటికి సంబంధించిన అన్ని రకాల శస్త్రచికిత్సలు అందిస్తామన్నారు. చిన్న వయసులో వచ్చే కంటి అద్దాలు, లాసిక్, ఐసీఎల్ ఇంప్లాంటేషన్ సర్జరీ ద్వారా క్లియర్ విజన్‌కు ఉచిత కన్సల్టేషన్, ఉచిత వైద్య సేవలు అందిస్తామన్నారు. కంటి పరీక్షలు చేయించుకోదలచిన వారు 93921 40005 నెంబరులో సంప్రదించాలని తెలిపారు

టైలరింగ్‌లో మహిళలకు ఉచిత శిక్షణ

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): స్వయం ఉపాధి పథకం కింద మహిళలకు టైలరింగ్‌లో ఉచిత శిక్షణ ఇస్తున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల సేవా సహకార సంస్థ ఈడీ శ్రీనివాసరావు తెలిపారు. రాష్ట్రంలో వెనుకబడిన ఆర్యవైశ్య, రెడ్డి, క్షత్రియ, కమ్మ, బ్రాహ్మణ, కాపు, తెలగ, బలిజ, ఒంటరి సామాజికవర్గాల మహిళలకు భవిష్యత్తుపై భరోసా పెంచేలా టైలరింగ్‌లో నిష్ణాతులైన వారితో 45/60/90 రోజులు శిక్షణ ఇచ్చి తదనంతరం కుట్టుమిషన్ అందజేస్తామన్నారు. వచ్చే మహిళలు 18-50 సంవత్సరాల మధ్య వయసు వారై రైస్ కార్డు కలిగి ఉండాలన్నారు. కమ్యూనిటీ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలన్నారు. ఆధార్ కార్డు, మొబైల్ ఉండాలన్నారు.

వేసవి జలాశయంలో జోరుగా చేపల వేట



సామర్లకోట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణ ప్రజలకు రెండు పూటలా తాగునీటిని శుద్ధి చేసి సరఫరా చేసే వేసవి జలాశయంలో గురువారం చేపల వేట జోరుగా జరిగింది. సుమారు నాలుగు టన్నుల చేపలను జలాశయంలో పట్టినట్టు సమాచారం. మరో నాలుగు రోజులు వేట కొనసాగుతుందని నిర్వాహకులు చెప్పారు. జలాశయం లోని నీటిని పంపింగ్ చేయడం నిలిపి వేశామని, కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రత్యామ్నాయ చర్యల ద్వారా గోదావరి జలాలను ఫిల్టర్ వాటర్ స్కీమ్‌కు మళ్లించి శుద్ధి చేసి తాగునీటిని ప్రజలకు సరఫరా చేస్తున్నామని మున్సిపల్ కమిషనరు శ్రీవిద్య గురువారం సాయంత్రం చెప్పారు.

ఎన్టీఆర్ బీచ్ సుందరీకరణ పనులు నెలలో పూర్తవ్వాలి: కలెక్టర్

సర్పవరం జంక్షన్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): సముద్రతీర ప్రాంతాన్ని పర్యాటకులను ఆకర్షిం చేలా అన్ని సౌకర్యాలు కల్పించి, పర్యాటక రంగం అభివృద్ధే ధ్యేయంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తోందని కలెక్టర్ షాన్‌మోహన్ అన్నారు. గురువారం ఆయన టూరిజం, నగరపాలక సంస్థ, కౌడా, పంచాయతీరాజ్ శాఖల అధికారులతో కలిసి సూర్యారావుపేట ఎన్టీఆర్ బీచ్‌లో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పర్యాటకులకు ఆహ్లాద కర వాతావరణం అందించేలా బీచ్‌ను పరిశు భ్రంగా తీర్చిదిద్దాలని అధికారులను ఆదేశిం చారు. ఉమ్మడి జిల్లాలోనే ప్రముఖ పర్యాటక ప్రదేశంగా కాకినాడ బీచ్‌ను అన్ని విధాలుగా ప్రభుత్వం అభివృద్ధి చేస్తోందన్నారు. బీచ్ పార్కు సందర్శనకు వచ్చే పర్యాటకులకు ఎటు వంటి అసౌకర్యం కలగకుండా బీచ్ పరిసరా లను పరిశుభ్రంగా ఉంచి సుందరంగా తీర్చిది ద్దాలన్నారు. పర్యావరణానికి అధిక ప్రాధాన్యత ఇచ్చేలా అధికారులు సమన్వయంతో పని చేసి మెరుగైన ఫలితాలు సాధించాలన్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకుని బీచ్ పార్కు అభివృద్ధి కోసం చేపట్టాల్సిన నూతన ప్రాజెక్టుల ఏర్పాటు కోసం అనువైన ప్రదేశాలను గుర్తించాలని ఆదేశించారు. ఎన్టీఆర్ బీచ్, బీచ్ పార్కు, యుద్ధ మ్యూజియం తదితర ప్రాంతాల్లో జరుగుతున్న సుందరీకరణ, ఆధునికీకరణ పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి నెలరోజుల్లో సందర్శ కులకు వినియోగంలోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. బీచ్‌లో అనధికారి కంగా క్రమపద్ధతి లేకుండా పలు దుకాణాల ఏర్పాటుపై అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బీచ్ ప్రదేశంలో క్లీనింగ్ పనులు సక్ర మంగా లేకపోవడం పట్ల నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం బీచ్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులపై వివిధ శాఖల అధికారులతో సమీక్షించారు. ఆర్డీవో మల్లి బాబు, కార్పొరేషన్ ఎస్ఈ కామేశ్వరరావు, జిల్లా టూరిజం శాఖ అధికారి పోశయ్య, తహసీల్దారు కుమారి, ఎంపీడీవో పసుపులేటి సతీష్, అసిస్టెంట్ టూరిజం అధికారి త్రిమూ ర్తులు, ఏపీటీడీసీ ఏఈ వెంకటేష్, కౌడా ఈఈ రామారావు, అధికారులు పాల్గొన్నారు.



అధికారులకు సూచనలిస్తున్న కలెక్టర్ షాన్ మోహన్

మత్స్య రంగం అభివృద్ధికి రూ.540 కోట్ల కేటాయింపు అభినందనీయం

కాకినాడ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మత్స్య రంగం అభివృద్ధికి రాష్ట్ర వార్షిక బడ్జెట్ లో రూ.540.16 కోట్లు కేటాయించడం అభినం దనీయమని జిల్లా మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు బలసాడి రంగారావు పేర్కొన్నారు. కాకినాడలోని జిల్లా మత్స్య శాఖ అధికారి కార్యాలయంలో గురువారం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా మత్స్య సహకార సంఘం బోర్డు సమావేశం నిర్వహించారు. రంగారావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి సంఘం ఎండీ, డీఎఫ్‌వో కె.కరుణాకరరావు, రాష్ట్ర ఫిషర్‌మెన్ సొసైటీ కన్వీనర్ అంపోలు సత్యనారాయణ, జిల్లా నెయిలీ కుల సంక్షేమ సంఘం అధ్యక్షుడు మేడపాటి వెంకటరావు విచ్చేశారు. పలు అంశాలపై చర్చించి తీర్మానాలు చేశారు. వార్షిక బడ్జెట్‌లో మత్స్య రంగం అభివృద్ధికి నిధుల కేటాయింపు పట్ల జిల్లా మత్స్య సహకార సంఘం తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తీర్మానం చేశారు. మత్స్య సహకార సంఘాలను బలోపేతం చేయడానికి తీర్మానించారు. చేపల వ్యాపారం చేసుకునే మత్స్యకారులకు మోపెడ్ విత్ ఐస్ బాక్స్ బదులుగా హీరో హోండా విత్ ఐస్ బాక్స్‌ను 75 శాతం సబ్సిడీపై మంజూరు చేయాలని తీర్మానం చేశారు. సముద్ర జలాల్లో వేట చేసుకునే మత్స్యకారులకే కాకుండా ఇన్లాండ్, రిజర్వాయర్లలో వేట చేసుకునే లైసెన్స్ హోల్డర్ గల మత్స్యకారులందరికీ వేట నిషేధ భృతిని ప్రభుత్వం ద్వారా అందించాలని తీర్మానించారు. కాకినాడ ఫిషింగ్ హార్బర్‌లో గల ఆప్ కాఫ్ బంకును జిల్లా మత్స్య సహకార సంఘానికి ఇప్పించాలని ప్రతిపాదన పంపాలని తీర్మానం చేశారు. కాకినాడలో గల సహకార సంఘాలకు సంబంధించిన స్థలంలో గల రూమ్‌ను జిల్లా మత్స్య సహకార సంఘం ఆఫీసుకు కేటాయించాలని విజయవాడ ఆఫ్ కాఫ్ వారిని కోరుతూ తీర్మానించారు. సమావేశంలో సంఘం వైస్ చైర్మన్లు, డైరెక్టర్లు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న మత్స్య సహకార సంఘం అధ్యక్షుడు రంగారావు

ఐసీడీఎస్ కార్యాలయంలో ఆటల పోటీలు

కార్పొరేషన్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళా దినోత్సవాన్ని పుర స్కరించుకుని కాకినాడ ఐసీడీఎస్ అర్బన్ కార్యాలయంలో సీడీపీవో జ్యోతి ఆధ్వర్యంలో అంగన్‌వాడీ సిబ్బందికి గురువారం ఆటలు పోటీలు నిర్వహించారు. విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. ఒక మహి ళను సత్కరించారు. న్యూట్రిషియన్ అనిత మిల్లెట్స్ ఉపయోగాలను వివరించారు. యోగ మాస్టర్ యోగా గురించి వివరిం చారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు అరుణశ్రీ, ప్రభావతి, దయామణి, అరుణ, దుర్గాంబ, గౌరీశ్రీపద్మ, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

కనీస వేతనం చెల్లించాలని ఆశా వర్కర్ల ధర్నా

కలెక్టరేట్ (కాకినాడ), మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఆశా కార్యకర్తలకు కనీస వేత నాలు చెల్లించాలని, పనిభారం తగ్గించా లని కోరుతూ ఏపీ ఆశా వర్కర్స్ యూని యన్ సీఐటీయూ జిల్లా గౌరవాధ్యక్షు రాలు బేబీరాణి, జిల్లా అధ్యక్షుడు దువ్వా శేషుబాబ్జీ కోరారు. గురువారం కాకినాడ కలెక్టరేట్ వద్ద ఆశా కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు గత ఆరేళ్ల గా వేతనాలు పెంచలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు కొన్ని వంద శాతం పెరుగు తున్నాయన్నారు. చాలీచాలని వేతనాలతో కుటుంబాలతో ఎలా బతకాలని ప్రశ్నించారు. ఆశా కార్యకర్తలకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఏపీ ఆశా వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ అనుబంధం) ఆధ్వర్యంలో చేపట్టిన ‘చలో విజయవాడ’ ఉద్రిక్తతకు దారితీసిందన్నారు. రైళ్లు, బస్సుల్లో వెళ్తున్న ఆశా కార్యకర్తలను పోలీసులు బలవంతంగా అదుపులోకి తీసుకుని నిర్బంధించారన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్‌కుమార్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు పాప, మణి, సత్యవతి, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న ఆశా వర్కర్లు

త్రిశాల్‌రాజ్‌కు ఘన సత్కారం

పెద్దాపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని రామారావుపేట శ్రీప్రకాష్ సినర్జీ స్కూల్లో చదివి శ్రీప్రకాష్ సినర్జీ టే బుల్ టెన్నిస్ అకడమీలో శిక్షణ పొంది న్యూఢిల్లీలోని పెట్రోలియం స్పోర్ట్స్ ప్రమో షన్ బోర్డుకు ఎంపికైన ఎస్.త్రిశాల్‌రాజ్ ఇండోర్‌లో జరిగిన అంతర్ రాష్ట్ర సబ్ జూనియర్స్, కేడెట్లకు జాతీయ స్థాయిలో జరిగిన టేబుల్ టెన్నిస్ పోటీల్లో మూడు ప తకాలు సాధించాడు. అండర్-15 డబుల్స్ విభాగంలో బంగారు పతకం, అండర్-15 గ్రూప్ విభాగంలో బంగారు పతకం, అండర్ -15 వ్యక్తిత్వ విభాగంలో రజత పతకం సాధించి రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తీసు కువచ్చారు. కాకినాడ టేబుల్ టెన్నిస్ అసోసి యేషన్ ప్రెసిడెంట్ సీహెచ్ విజయప్రకాశ్, పాఠశాల జాయింట్ సెక్రటరీ సీహెచ్ సమీర రూ.50వేలు నగదు బహుమతిని పాఠశాల పూర్వ విద్యార్థి త్రిశాల్‌రాజ్‌కు అందించి అభి నందించారు. కార్యక్రమంలో కాకినాడ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సెక్రటరీ కె.మోహన్ బాబు, సీనియర్ కోచ్ పి.వేణుగోపాలరావు, కోశాధికారి పి.రామకృష్ణ, మెంబర్ టి.ఉష, కోచ్ శ్రీరామ్, త్రిశాల్ తల్లిదండ్రులు సూర్య ప్రకాష్, శైలజ పాల్గొన్నారు.



త్రిశాల్‌రాజ్‌ను అభినందిస్తున్న దృశ్యం

స్వచ్ఛంద సంస్థ చొరవతో మురుగునీటి సమస్యకు పరిష్కారం

పిఠాపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పట్టణంలోని కత్తులగూడెం శివారులో మురుగునీరు నిలిచిపోయి ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మూడు వార్డుల నుంచి వస్తున్న మురుగునీరు బయటకు పోయేందుకు అవుట్‌లెట్లు లేక నిలిచిపో తోంది. ఆరునెలలుగా ఇదే పరిస్థితి నెలకొన డంతో ఆ ప్రాంతమంతా దుర్గంధపూరితంగా మారింది. దోమల బెడదతో సతమతవుతు న్నారు. కత్తులగూడెం పరిసర ప్రాంతాలకు చెందిన వారు విషజ్వరాలు బారిన పడుతు న్నారు. పలుమార్లు అధికారులకు విన్నవిం చినా, మునిసిపల్ సమావేశాల్లో వార్డు కౌన్సి లర్ చెల్లూరి లోవరాజు ప్రస్తావించారు. అయినప్పటికీ మునిసిపల్ అధికారులు స్పందించకపోవడంతో ప్రజల ఇబ్బందులు అధికమయ్యాయి. ఆ ప్రాంతానికి చెందిన స్వచ్ఛంద సంస్థ బర్నింగ్ టూల్ మినిస్ట్రీస్ అధినేత కె.ఎలీషా స్పందించారు. ఆయన స్వయంగా ఎక్స్‌కవేటర్ ఏర్పాటు చేయించి అక్కడ ఉన్న మురుగునీటిని కిందకుపోయేలా కాలువలు తవ్వించారు. దుర్గంధపూరిత వాతా వరణం, దోమల బెడదతో ప్రజలు పడుతున్న అవస్థలను గమనించి ఈ పనులు చేయించి నట్టు చెప్పారు.



కత్తులగూడెం శివారులో నిలిచిపోయిన మురుగు నీటిని ఎక్స్‌కవేటర్‌తో తొలగిస్తున్న దృశ్యం

‘పాస్టర్లకు గౌరవ వేతనాల బకాయిలు విడుదల చేయాలి’

కాకినాడ సిటీ, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో పాస్టర్లకు గౌరవ వేతనాల బకాయిలు విడుదల చేయాలని నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ కాకినాడ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం, ప్రతినిధులు మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూఖ్‌ని కోరారు. గురువారం అమరావతిలో వారు క్రైస్తవులకు సంబంధించిన వివిధ అంశాలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ అమరపూడి శేఖర్‌ను కలిసి పాస్టర్ల గౌరవ వేతనం, చర్చిలకు అనుమతుల విషయమై చర్చించారు. ఈ నెల 15న పాస్టర్లు అందరికీ గౌరవ వేతనం మూడు నెలల బకాయిలు చెల్లిస్తామని, ఏప్రిల్ 15కల్లా మొత్తం బకాయిలను పూర్తిగా వారి ఖాతాలో జమ చేస్తామని తెలిపారని కౌన్సిల్ జిల్లా అధ్యక్షుడు మోసా అబ్రహం వెల్లడిం చారు. కార్యక్రమంలో ఎన్‌సీసీ కాకినాడ జిల్లా ఎస్సీ వెల్ఫేర్ వింగ్ ప్రెసిడెంట్ కాసరపు సింహాద్రి, కాకినాడ రూరల్ యూత్ వింగ్ ప్రెసిడెంట్ మోసా సుందర్‌పాల్, కాకినాడ సిటీ ప్రతినిధి నక్కా షాలెంరాజు పాల్గొన్నారు.

‘చెత్తను సంపద కేంద్రానికి పంపండి’

కొత్తపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఇళ్ల వద్ద ఉన్న చెత్తను బయట వేయకుండా చెత్త సంపద కేంద్రానికి పం పించాలని కొత్తపల్లి ఈవోపీఆర్డీ సత్యారెడ్డి, కార్యదర్శి ఆర్ఎస్ కుమార్ గ్రామస్తులకు విజ్ఞప్తి చేశారు. అమీనబాద్ పంచాయతీ పరిధిలో ఇళ్లకు చెత్త డబ్బాలను గురువారం పంపిణీ చేశారు. పచ్చ రంగు ప్లాస్టిక్ డబ్బాలో తడి చెత్త (బీర, బెండ, ఆ నబ తదితర కూరగాయల చెత్త), నీలం రంగు డబ్బాలో పొడి చెత్త (చిత్తు కాగితాలు, ప్లాస్టిక్ వస్తువులు) వేర్వేరుగా వేయాలన్నారు. ఇలా ప్రతి ఇంట్లో వేర్వేరుగా నిల్వ చేసిన తడి, పొడి చెత్తలను పంచాయతీల్లో పనిచేసే క్లాప్‌మిత్రల ద్వారా సంపద తయారీ కేంద్రాలకు తరలించాలని విజ్ఞప్తి చేశారు. ఇళ్లల్లో చెత్తను బహిరంగంగా వేయకుండా చెత్త సంపద కేంద్రాలకు తరలించడం వల్ల గ్రామాలు పారిశుధ్యంగా ఉండడంతో పాటు ప్రజలు ఆరోగ్యవంతులుగా జీవనం సాగిస్తారని సత్యారెడ్డి, కుమార్ ప్రజ లకు అవగాహన కల్పించారు.



చంద్రబాబునాయుడిని కలిసిన గిరీష్‌వర్మ

పిఠాపురం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడిని పిఠాపురం మాజీ ఎమ్మెల్యే ఎస్వీ ఎస్ఎన్ వర్మ తనయుడు గిరీష్‌వర్మ గురు వారం కలిశారు. విశాఖపట్టణంలో జరిగిన పుస్తక ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొనేం దుకు వచ్చిన చంద్రబాబును గిరీష్ కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు.

సత్తెమ్మ తల్లి విగ్రహావిష్కరణ



కొత్తపల్లి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని జనసేన పిఠాపురం నియోజకవర్గ ఇన్‌చార్జి మర్రెడ్డి శ్రీనివాసరావు అన్నారు. రవీంద్రపురంలో నూతనంగా నిర్మించిన సత్తెమ్మ తల్లి విగ్రహాన్ని గురువారం ఆయన ఆవిష్కరించారు. జనసేన డాక్టర్ల విభాగ ప్రతినిధి డాక్టర్ జ్యోతుల శ్రీనివాస్, పీబీసీ డీసీ-1 చైర్మన్ మురాలశెట్టి సునీల్‌కుమార్, టెలికం సలహా సంఘం జిల్లా డైరెక్టర్ వెంక ట్రావు, జనసేన నాయకులు తెలగంశెట్టి వెంకటేశ్వరరావు, సానా నాగు, చేనేత కార్మిక నాయకుడు రొబ్బి నటరాజు, కార్యకర్తలు పాల్గొన్నారు.

రైతులకు వంతుల వారీగా సాగునీటి సరఫరా

తాళ్లరేవు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పి.మ ల్లవరం గ్రాంటు రైతులకు సాగునీటిని వం తుల వారీ విధానంలో అందిస్తామని కాకి నాడ ఆర్డీవో మల్లిబాబు తెలిపారు. గురువా రం ఆయన కాకినాడ రూరల్ సీఐ చైతన్య కృష్ణ, కోరింగ ఎస్ఐ పి.సత్యనారాయణలతో కలిసి పంటచేలను పరిశీలించారు. ఈ నీటి ని ఎగువనున్న రైతులు ఎవరైనా ఇంజన్లు, మోటార్లతో తోడినా, అక్రమంగా దారిమళ్లిం చినా, కాల్వలకు గండ్లుకొట్టినా కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. అధికారుల విధులకు ఆటంకం కల్పించినా, బెదిరించినా వారిని అరెస్టు చేసి జైలుకు పంపిస్తామని కలెక్టర్ చెప్పారన్నారు. ఎవరైనా సాగునీటి అక్రమాలకు పాల్పడితే కలెక్టర్ మొబైల్ నెం.7993332244కు వాట్సాప్ ద్వారా సమా చారం ఇవ్వాలన్నారు. పర్యటనలో మత్స్య శాఖ ఏడీ కరుణాకరావు, తహసీల్దారు త్రినా థరావు, డిప్యూటీ తహసీల్దారు సూరిబాబు, ఆర్ఐ రామకృష్ణ, ఇరిగేషన్ అధికారులు, టీడీపీ నేతలు ధూళిపూడి వెంకటరమణ, వుంగరాల వెంకటేశ్వరరావు, నీటి సంఘం నేతలు పాల్గొన్నారు.

‘మహిళా సాధికారతతో దేశాభివృద్ధి’

గొల్లప్రోలు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మహిళా సాధికారికతతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని జనవిజ్ఞాన వేదిక సమత జిల్లా కన్వీనర్ చల్లా ఉమారాజ మంగతాయారు, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు డి.పద్మా వతి అన్నారు. సీఐటీయూ మండల కమి టీ ఆధ్వర్యంలో గొల్లప్రోలు పట్టణంలో గురువారం సాయంత్రం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. పని ప్రదేశాల్లో మహిళలకు భద్రత కల్పించా లన్నారు. సీఐటీయూ మండల కమిటీ అధ్య క్షుడు ఓరుగంటి నందీశ్వరుడు మాట్లాడుతూ మహిళలు, బాలికలపై నేటికీ వివక్ష కొనసాగ డంతో పాటు అత్యాచారాలు పెరగడం ఆందో ళన కలిగిస్తోందన్నారు. కార్యక్రమంలో సీఐటీ యూ నాయకుడు కుంచే చిన్నా, యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి సీతారామరాజు, మండల ప్రధాన కార్యదర్శి ఎం.సత్యనారాయణ, దాడి పద్మనాభం, తులసి పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సమత జిల్లా కన్వీనర్ మంగతాయాలరు



ప్రసంగిస్తున్న అప్పలకొండ

మహిళా హక్కులపై అవగాహన పెంచుకోవాలి

సామర్లకోట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పాఠశాల స్థాయి నుంచే బాలికలు మహిళా చట్టాలు, హక్కులపై అవగాహన పెంచుకోవాలని మానవ హక్కుల పరిరక్షణ సంఘం జిల్లా అధ్యక్షుడు నూతలపాటి అప్పలకొండ పేర్కొన్నారు. సామర్లకోట జడ్పీ బాలికోన్నత పాఠశాలలో పాఠశాల హెచ్ఎం యు.మీనామాధురి అధ్యక్షతన గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. సమాజంలో మహిళల పాత్ర, బాలికల అక్రమ రవాణా, బాలికలపై వేధింపులు, బాల్యవివాహాలు తదితర నేరాలను గుర్తించడం, ఎదుర్కోవడం వంటి అంశాలను అప్పలకొండ సమగ్రంగా వివరించారు. హెచ్ఎం మీనామాధురి మాట్లాడుతూ ప్రతి బాలికా విద్యకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకుని అన్ని రంగాల్లో ముందంజ వేయాలని సూచించారు. పలువురు ఉపాధ్యాయులు ప్రసంగించారు.

గొల్లప్రోలు నగర పంచాయితీ కార్యాలయము

ఆర్.ఒ.సి.నెం.215/2024-ఎ1 తేది:05-03-2025

బహిరంగ వేలం నోటీసు

గొల్లప్రోలు నగరపంచాయితీలోని 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి డైలీ మార్కెట్టు రోడ్డు మార్జినుల యందు రుసుములు (ఆశీలు), వసూలు చేసుకొనే హక్కు కొరకు ది.12-03-2025 తేది బుధవారం ఉదయం గం.11-00లకు కమీషనరు లేదా వారి అనుమతి పొందిన వారిచే నగరపంచాయితీ కార్యాలయంలోని కౌన్సిలు హాలు నందు బహిరంగ వేలం నిర్వహించుట జరుగుచున్నది. ఆసక్తి గల వారు రూ.1,00,000/-లు అడ్వాన్సు సొమ్ము నగదు రూపలములో చెల్లించి మరియు రూ. 2,00,000/- విలువ గల సాల్వెన్సీ సర్టిఫికెట్ సమర్పించి వేలం పాటలో పాల్గొనవచ్చును.

షరతులు: 1. పై పాటను ఎట్టి కారణము చూపకనే వాయిదా వేయుటకు లేదా రద్దు చేయుటకు ఈ దిగువ సంతకందారుకు పూర్తి అధికారం కలదు. 2. గెజిట్ నెం.06/2025, తేది. 23-12-2024 గల షరతులకు లోబడవలెను. 3. ఇతర వివరములు కొరకు కార్యాలయపు పని వేళలలో సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకొనవచ్చును.

సం/- కమీషనరు, గొల్లప్రోలు నగరపంచాయితీ

జగ్గంపేటలో బీవోఐ నూతన బ్రాంచ్

జగ్గంపేట, మార్చి 6(ఆంధ్రజ్యోతి): జగ్గంపేటలోని కోడూరి కాంప్లెక్స్‌లో గురు వారం బ్యాంక్ ఆఫ్ ఇండి యా నూతన బ్రాంచ్‌ని ప్రారంభించారు. హైదరాబాద్ ఎఫ్‌జీఎంఓ మనోజ్, కె.శ్రీ వాత్సవ దీన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో బ్రాంచ్ మే నేజర్ సీడీ శంకర్, కె.భైరవకృష్ణ, కందుల చిట్టిబాబు, కోడూరి శ్రీనివాస్‌చౌదరి, మం ద్రు ఎర్రబాబు తదితరులు పాల్గొన్నారు.

రంపచోడవరం

• రంపచోడవరం • మారేడుమిల్లి • దేవీపట్నం • రాజవొమ్మంగి • అడ్డతీగల • గంగవరం • వై రామవరం • చింతూరు • కూనవరం • వీఆర్ పురం • ఎటపాక

ముఖ్యమంత్రి ఆదేశాలు బేఖాతరు

- అల్లూరి జిల్లాలో కానరాని రోడ్ల మరమ్మతులు
- అవస్థలు పడుతున్న ప్రజలు
- పట్టించుచోని అధికారులు


అధ్వానంగా ఉన్న రహదారి

మోతుగూడెం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అల్లూరి జిల్లా ఆర్‌వీ నగర్ నుంచి పాలగెడ్డ వరకు, మారేడుమిల్లి నుంచి లక్కవరం జంక్షన్ వరకు గల ఆర్‌అండ్‌బీ రహదారి అధ్వా నంగా మారి ప్రయాణికులకు నరకాన్ని చూపిస్తోంది. ఈ రహదారి మరమ్మతులను జిల్లా అధికారుల నిర్లక్ష్యం వల్ల ఇంత వరకు చేపట్టలేదు. ముఖ్యమంత్రి ఆదేశాల ఈ రోడ్లకు వర్తించవా? అధికారులు పట్టించుకోరా అని ఈ ప్రాంత ప్రజ లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నరకకూపంగా మారిన అనేక రహదారులకు మరమ్మతులు చేపట్టడానికి రూ.800 కోట్లు పైనే నిధులు కేటాయించింది. సంక్రాంతి లోపు ఈ మరమ్మతులు చేపట్టి ప్రజల ఇబ్బందులు తీర్చాలని ముఖ్యమంత్రి స్వయంగా తెలిపారు. దీంతో మంచి రోజులు వచ్చాయని ఈ ప్రాంత ప్రజలు ఆశించారు. కానీ వారి ఆశ అడి ఆశగానే మిగిలిపోయింది. రాష్ట్ర వ్యాప్తంగా రహదారులకు మరమ్మతులు చేపట్టిన రాష్ట్ర ఆర్‌అండ్‌బీ అధికారులు అల్లూరి జిల్లాలో పట్టించుకోకపోవడం దురదృష్టకరం. దీంతో ఇతర రాష్ట్రాల నుంచి సంక్రాంతి, శివ రాత్రి పండుగలకే కాకుండా ఈ ప్రాంతంలో అత్యంత వైభవంగా జరిగే మన్యం కొండ జాతరకు వచ్చిన ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారు. కొన్ని చోట్ల రహదారి నామరూపాలు లేకుండాపోయింది. ఏపీ జెన్‌కో వారి ప్రధాన ఆదాయానికి కారణమైన 3 జల విద్యుత్ కేంద్రాలు సీలేరు, డొంకరాయి, పొల్లూరు ఈ ప్రాంతంలోనే ఉన్నాయి. కేవలం ఈ 3 ప్రాజెక్టులకు కలిపే రహదారి కాకుండా 4 రాష్ట్రాలను కలిపే రహదారి ఇంత నిర్లక్ష్యానికి గురి కావడం అన్యాయం. ఈ నిర్లక్ష్యం, అధికారులు వైఖరిని ప్రభుత్వ దృష్టికి పత్రికల ద్వారా అయినా తెలియాలని ప్రజలు భావిస్తున్నారు. ఈ ప్రాంత గిరిజన ప్రజలకు అత్యవసర చికిత్స అవసరమైన చింతపల్లి, రంపచోడవరం, చింతూరు వెళ్లాలంటే అంబులెన్స్ ఈ రహదారి ద్వారా రావాలంటే నానా ఇక్కట్లు పడుతున్నారు. తెలంగాణ, చత్తీస్‌ఘడ్, ఒడిస్సా, ఆంధ్ర ప్రాంతాలను కలిపే ఏకైక రహదారి దుస్థితి ఏళ్ళ తరబడి దయనీయంగా ఉండడం చాలా దురదృష్టకరం. ఇప్పటికైనా అధికారులు స్పందించి తక్షణమే ఈ రహదారి మరమ్మతులు చేయాలని ప్రజలు, వాహనదారులు, స్థానికులు ముక్తకంఠంతో కోరుతున్నారు.

టెండర్లు పూర్తి

● బాలసుందర్, పాడేరు ఇంజనీర్

ఆర్‌వీ నగర్ నుంచి పాలగడ్డ వరకు ఉన్న మార్గంలో శిథిలమైనచోట కొత్త రహదారి నిర్మాణానికి నిధులు విడుదలయ్యాయి. దీనికి సంబంధించి టెండర్లు పూర్తయ్యాయి. జిల్లాలో ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ఉన్నందున పనులు చేపట్టడానికి ఈసీ అనుమతులు కోరారు. అనుమతి వచ్చిన వెంటనే పనులు ప్రారంభిస్తామని పాడేరు ఆర్‌అండ్‌బీ శాఖ కార్యనిర్వహణాధికారి బాలసుందర్ తెలిపారు.

'జీవో నెం.3కు చట్టబద్ధత కల్పించాలి'

దేవీపట్నం, మార్చి 6(ఆంధ్రజ్యోతి): షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉన్న ఆదివాసీ పట్టభద్రులకు జీవో నెం.3కు చట్టబద్ధత కల్పించి 100 శాతం ఉద్యోగాలు ఆదివాసీ పట్టభద్రులతోనే భర్తీ చేస్తామని అరకు లో చంద్రబాబు ఎన్నికల ముందు ఇచ్చిన హామీ నెరవేర్చాలని ఆదివాసీ జేఏసీ రాష్ట్ర వైస్ చైర్మన్ తెల్లం శేఖర్ డిమాండ్ చేశారు. గురువారం ఆయన మాట్లాడుతూ ట్రైబల్ అడ్వైజర్ కమిటీని తక్షణమే ఏర్పాటుచేసి షెడ్యూల్డ్ ప్రాంత ఉద్యోగాల నియామకాల చట్టం ప్రకటించి ఆదివాసీ ప్రత్యేక డీఎస్సీ ప్రకటించిన తర్వాతే 2025 జనరల్ డీఎస్సీ ప్రకటించాలన్నారు. ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు 50 వేలకోట్లు విడుదల చేయాలన్నారు. ఆదివాసీ యువత స్వయం అభివృద్ధికి ట్రైకార్ రుణాలు తక్షణమే మంజూరు చేయాలని 1/70 చట్టంపై మొదలైన అంశాలపై అసెంబ్లీలో చర్చ జరపాలని డిమాండ్ చేశారు.

పదో తరగతి పరీక్షలు నిర్వహణకు పగడ్బందీ చర్యలు


సమావేశంలో మాట్లాడుతున్న ఐటీడీఏ పీవో

రంపచోడవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 17 నుంచి ప్రారంభమయ్యే పదో తరగతి పరీక్షలు నిర్వహించేందుకు పగడ్బందీ చర్యలు చేపట్టామని ఐటీడీఏ పీవో కట్టా సింహాచలం అన్నారు. గురువారం స్థానిక ఐటీడీఏ కార్యాలయంలో ఆయన జిల్లా విద్యాశాఖాధికారి బ్రహ్మజీరావు, ఏజెన్సీ విద్యాశాఖాధికారి వై.మల్లేశ్వరరావుతో కలిసి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులతో పరీక్షల నిర్వహణపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ పరీక్షా కేంద్రాల వద్ద త్రాగునీరు తదిత సదుపాయాలు కల్పించాలన్నారు. సమావేశంలో అసిస్టెంట్ కమిషనర్ శశికుమార్, రీజనల్ జాయింట్ డైరక్టర్ విజయభాస్కర్, డీఆర్‌పీ రత్నరాజు, ఎంఈవో ఎం.సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు నేత్ర పరీక్షలు


విద్యార్థులకు కళ్లజోళ్లు అందజేస్తున్న దృశ్యం

మోతుగూడెం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): చింతూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తులసిపాక పరిధిలో సబ్‌సెంటర్ లక్కవరం విలేజ్‌లో ఏకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్‌లో వైద్య శిబిరం నిర్వహించారు. అక్టోబరు 2024లో పరీక్షలు చేయించిన వారికి గురువారం అవసరమైన విద్యార్థులకు కళ్ళ అద్దాలు, స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ ఎస్.ఉదయ్‌కుమార్ రెడ్డి, కంటి వైద్యుడు కిషోర్ పంపిణీ చేశారు. వైద్యాధికారి ఎస్.ఉదయ్‌కుమార్ రెడ్డి మాట్లాడుతూ దృష్టి లోపం ఉన్న విద్యార్థులకు కంటి పరీక్షలు చేయించి అవసరమైన వారికి కళ్ళద్దాలు అందజేశామన్నారు. ముక్తేశ్వరరావు, హెచ్‌ఈవో సరోజిని, కె.గంగరాజు, జయ, వెంకటేశ్వరరావు, ఏఎన్ఎంలు, హెల్త్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి స్కూల్‌లో ఫేర్‌వెల్ డే

రాజవొమ్మంగి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం ఫేర్‌వెల్ డే వేడుకలు జరుపుకున్నారు. పదో తరగతి విద్యార్థులకు కింద తరగతి విద్యార్థులు వీడ్కోలు పార్టీ ఏర్పాటు చేశారు. పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు రాజమ్మ, విద్యా కమిటీ చైర్మన్ మరిచెర్ల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగింది. వివిధ సాంస్కృతిక కార్యక్రమాలతో విద్యార్థులు సందడి చేశారు. ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ పాఠశాలలో ఉన్న పదో తరగతి విద్యార్థులు 97మంది పరీక్షలు బాగా రాసి మంచి మార్కులు సాధించి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. చదువుకున్న పాఠశాల, ఊరికి, తల్లిదండ్రులకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీహెచ్ శివకృష్ణ, ఆర్.వెంకటరమణ, భవానీ, యేసుకుమారి, జయలక్ష్మి, సీహెచ్‌వీవీఎస్ఎన్ మూర్తి, ఎం.కొండబాబు, బి.నాగేశ్వరరావు, నానాజీ, పోసిబాబు, జి.వెంకటరమణ, పాల్‌బాబు, ఎస్.అప్పారావు, ఎ.అప్పారావు, విఘ్నేశ్వరరావు, శాంతి ప్రియ, విద్యా కమిటీ సభ్యులు ఆలీ, పాపాని బద్రి, బి.శ్రీను, కె.ప్రశాంత్‌కుమార్ పాల్గొన్నారు.

మహిళా దినోత్సవంను జయప్రదం చేయండి


సమావేశంలోమాట్లాడుతున్న మహిళా ఉపాధ్యాయులు

ఎటపాక, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రేపు నిర్వహించే ప్రపంచ మహిళా దినోత్సవంను జయప్రదం చేయాలని ఆదివాసీ టీచర్స్ అసోసియేషన్ మహిళ కమిటీ అధ్యక్షురాల ఎస్ గంగాభవానీ పిలుపునిచ్చారు. గురువారం లక్ష్మీదేవిపేటలో జరిగిన సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం మండల విద్యావనరుల శాఖ కార్యాలయం ఆవరణలో ఘనంగా మహిళా దినోత్సవం నిర్వహిస్తున్నట్లు చెప్పారు. అన్నిశాఖల్లోని మహిళా ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నాలని కోరారు. ఈకార్యక్రమంలో టీచర్లు పద్దం పుల్లయ్య, పాయం తులసి, తుర్రం రజిని, శీలం విజయకుమారి, గొంది రాధ పాల్గొన్నారు.

జగ్గంపేట

• జగ్గంపేట • తుని • ప్రత్తిపాడు

అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ
- ఏలేశ్వరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం


ఏలేశ్వరంలో శిలాఫలకం ఆవిష్కరించిన ఎమ్మెల్యే సత్యప్రభ

ఏలేశ్వరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. గురువారం మండలంలోని పలు అభివృద్ధి పనులకు ఆమె శ్రీకారం చుట్టారు. యర్రవరంలో నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఆంజనేయస్వామి ఆలయ ప్రాంగణంలో 15వ ఆర్థిక సంఘం నిధులతో టైల్స్ వేసేందుకు శంకుస్థాపన చేశా రు. నగర పంచాయతీ పరిధిలోని షిర్డీ నగర్‌లో సీసీ రోడ్డు, దిబ్బలపాలెంలో డ్రైన్ల నిర్మాణం తదితర పనులకు భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా సత్యప్రభ మాట్లాడు తూ గత ప్రభుత్వంలో నియోజక వర్గంలో ఎలాంటి అభివృద్ధి జరగక ఎక్కడపడితే అక్కడ రోడ్లు, డ్రైనేజీలు అధ్వానంగా మారాయన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయన్నారు. కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి వరుపుల తమ్మయ్యబాబు, ఎంపీపీ గొల్లపల్లి బుజ్జి, మునిసిపల్ చైర్‌పర్సన్ అలమండ సత్యవతి, టీడీపీ పట్టణ అధ్యక్షుడు మూది నారాయణస్వామి, జ్యోతుల పెదబాబు, బస్వా ప్రసాద్, షైరాల కనకారావు పాల్గొన్నారు.

కార్యకర్తల అభ్యున్నతికి కృషి

ప్రత్తిపాడు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): టీడీపీ కార్యకర్తల అభ్యున్నతికి సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేశ్ కృషి చేస్తున్నారని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ అన్నారు. స్థానిక తోటవీధిలోని పార్టీ కార్యాలయం వద్ద పార్టీ సభ్యత్వ నమోదు, గుర్తింపు కార్డుల పంపిణీని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడారు. అలాగే మండలంలోని ఒమ్మంగి, టి.రాయవరం గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు తపాల శాఖా బీమా చెక్కులను ఎమ్మెల్యే అందించారు. కార్యక్రమాల్లో కార్యక్రమంలో టీడీపీ నాయకులు కొమ్ముల కన్నబాబు, అమరాది వెంకట్రావు, ఇండియా పోస్టు పేమెంట్ బ్యాంక్ బ్రాంచ్ మేనేజర్ కలసాల రాజ్‌కుమార్, మేనేజర్ నీలి బాలాజీరావు, సామర్లకోట సబ్ డివిజనల్ అధికారి అనిల్ అంబేడ్కర్, తపాలా శాఖ ఉద్యోగులు పాల్గొన్నారు.

రూ.1,21,000 రికవరీ చేయండి

- ఉపాధి హామీ పీడీ వెంకటలక్ష్మి
- తొండంగి, తుని రూరల్‌లో సామాజిక తనిఖీ ప్రజావేదికలు


తునిలో ప్రజా వేదికలో మాట్లాడుతున్న పీడీ వెంకటలక్ష్మి

తొండంగి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): మండలంలో గత సంవత్సరం నిర్వహించిన ఉపాధి హామీ పనులకు సంబంధించి గురువారం మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి పీడీ వెంకటలక్ష్మి ఆధ్వర్యంలో గతంలో జరిగిన రూ.8 కోట్ల పనులకు సంబంధించి గ్రామాల వారీగా ఆర్పీలు సామాజిక తనిఖీ నివేదికలను సమర్పించారు. దీనికి సంబంధించి రూ.1,21,000ను సంబంధిత వ్యక్తుల నుంచి రికవరీ చేయాలని పీడీ ఆదేశించారు. కార్యక్రమంలో ఏపీడీ జగదాంబ, రాజేష్, ఈవోఆర్డీ మల్లిఖార్జునరావు, ఏపీవో రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

రూ.87,000 రికవరీకి ఆదేశం

తుని రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): 2024-24లో మండలంలో 23 పంచాయతీల్లో ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీలు నిర్వహించి మండల పరిషత్ కార్యాలయంలో ప్రజావేదిక నిర్వహించారు. ఉపాధి హామీ పీడీ అడపా వెంకటలక్ష్మి ముఖ్య అతిథిగా హాజరుకాగా, ఎంపీడీవో సాయి నవీన్ అధ్యక్ష తన కార్యక్రమం జరిగింది. రూ.14.91 కోట్ల పనులకు సంబంధించి తనిఖీల రిపోర్టులను పరిశీలించి అవకతవకలను గుర్తించారు. వీటికిగాను రూ.87వేలు రికవరీకి ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో ఏపీడీ జగదాంబ , ఏపీవో నారాయణరావు, పంచాయతీరాజ్, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులు ఉన్నారు.

రైతుకు ఇంకుడు గుంతలతో మేలు

గండేపల్లి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఇంకుడు గుంతలు రైతుకు ఎంతో ఉపయోగకరమని పీడీ అడపా వెంకటలక్ష్మి అన్నారు. కె.గోపాలపురం గ్రామంలో గురువారం ఆమె పర్యటించి ఉపాధి హామీ పనులు, ఇంకుడుగుంతలను పరిశీలించారు. ఈ సందర్భంగా మస్టర్లు తనిఖీ చేశారు. ఆమె మాట్లాడుతూ ఇంకుడుగుంతల వల్ల భూగర్భ జలాలు పెరగడంతో పంటలకు మందుకొట్టే సమయంలో నీరు ఉపయోగపడుతుందన్నారు. రైతులంతా ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఏపీవో గంగాభవానీ మాట్లాడుతూ మండలంలో 210 ఇంకుడు గుంతలు టార్గెట్ ఉందని జూన్ నెలాఖరుకు పూర్తి చేయాల్సి ఉందన్నారు. ఇప్పటికి సుమారు 29 ఇంకుడు గుంతలు ఏర్పాటు చేశామని మిగతావి జూన్ నెలాఖరుకు పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఈసీ రమేష్, టీఏలు శ్రీను, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు వివరాలు నమోదు చేయించుకోవాలి

జిల్లా వ్యవసాయ అధికారి విజయ్‌కుమార్


ప్రత్తిపాడులో రైతులతో మాట్లాడుతున్న విజయ్‌కుమార్

ప్రత్తిపాడు, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): భూమి ఉన్న రైతులు దగ్గరలో ఉన్న రైతు సేవా కేంద్రాలను సందర్శించి ఫార్మర్ రిజిస్ట్రీ పోర్టల్‌లో వివరాలు నమోదు చేయించుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.విజయ్‌కుమార్ చెప్పారు. ప్రత్తిపాడు రైతు సేవా కేంద్రాన్ని గురువారం ఆయన సందర్శించారు. ఆయన మాట్లాడుతూ రైతులు తమ భూముల వివరాలు పోర్టల్‌లో నమోదు చేయించుకోవడం ద్వారా యూనిక్ ఐడీ నెంబర్ లభిస్తుందని దీనివల్ల రైతులకు అన్ని పథకాలు వర్తిస్తాయని తెలిపారు. కార్యక్రమంలో జగ్గంపేట వ్యవసాయ సంచాలకులు వైవీ గంగాధర్, వ్యవసాయ సహాయకులు కుమార్, అర్జున్, సిబ్బంది పాల్గొన్నారు.

పది పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చాలి

డీఈవో రమేష్


అద్దరిపేటలో విద్యార్థులతో మాట్లాడుతున్న డీఈవో రమేష్

తొండంగి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు ఉత్తమ ప్రతిభకనబర్చి మంచి మార్కులు సాధించాలని జిల్లా విద్యాశాఖాధికారి పి.రమేష్ అన్నారు. గురువారం ఆయన మండలంలోని పలు పాఠశాలలను తనిఖీ చేశారు. అద్దరిపేట ఉన్నత పాఠశాలలో డ్రాపవుట్స్‌పై ఇన్‌చార్జి హెచ్ఎం రమణిని ప్రశ్నించారు. అనంతరం ఆయన స్థానిక ప్రాథమిక పాఠశాలను పరిశీలించారు. యర్రయ్యపేట ప్రాథమిక పాఠశాలను సందర్శించి రికార్డులు తని ఖీ చేశారు. వాకదారిపేట కేజీబీవీని ఆయన పరిశీలించి పదో తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. స్టాకు రూమ్ పరిసరాలు, రికార్డులు తనిఖీ చేసి పలు సూచనలు చేశారు.

ఆదిత్యలో జాతీయ ఫార్మసీ డే



గండేపల్లి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఫార్మసీలో ప్రొఫెసర్ ఎంఎల్ స్క్రాఫ్ జన్మదినోత్సవం తరపున జాతీయ ఫార్మసీ విద్యా దినోత్సవాన్ని అకడమిక్ అండ్ ప్లానింగ్ కమిటీ నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.రవిశంకర్ తెలిపారు. ఫార్మసీ రంగంలో ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ అండ్ స్టార్టప్‌లపై సదస్సు నిర్వహించారు. సెషన్‌కు స్పీకర్‌గా కాకినాడ సూర్య మెడికల్స్ వ్యవస్థాపకుడు, కాకినాడ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ ట్రెజరర్ కేదార్‌శెట్టి సురేష్ వ్యవహరించారు. మందుల విషయంలో ప్రజలకు మార్గనిర్దేశనం చేయడంపై అవగాహన కల్పించారు.

ముగిసిన వర్క్‌షాప్

యూనివర్శిటీలోని ఫ్రెష్‌మ్యాన్ ఇంజనీరింగ్ విభాగంలో పర్సనాల్టీ డెవలప్‌మెంట్ అండ్ స్టడీ స్కిల్స్ అంశంపై రెండు రోజుల ప్రత్యేక వర్క్‌షాప్ జరిగింది. ముఖ్యవక్తగా డాక్టర్ జగన్నాధరావు హాజరై ఫెయిల్యూర్ ఈజ్ నాట్ యువర్ డ్రీమ్ ది సక్సెస్ ప్రాసెస్ అనే అంశంపై ప్రసంగించారు. ఈ వర్క్‌షాప్ ద్వారా విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసం, అధ్యయన నైపుణ్యాలు, సమయ నిర్వహణ, కమ్యూనికేషన్ స్కిల్స్‌పై మార్గదర్శకాలు అందించారు.

ప్రగతిలో ముగిసిన వర్క్‌షాప్

గండేపల్లి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని సూరంపాలెం ప్రగతి ఇంజనీరింగ్ కళాశాల కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఈనెల 5, 6 తేదీల్లో జరిగిన డీ కోడింగ్ డేటా అండ్ లాంగ్వేజ్ హ్యాండ్స్ ఆన్ డేటా సైన్స్ అండ్ నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్ అనే అంశంపై నిర్వహించిన వర్క్‌షాప్ ముగిసిందని కళాశాల చైర్మన్ డాక్టర్ పరుచూరి కృష్ణారావు తెలిపారు. ముఖ్య అతిథిగా డేటా వ్యాలీ నుంచి డేటా సైంటిస్ట్ యు.కేశవ్ హాజరయ్యారు. హ్యాండ్స్ ఆన్ మెషిన్ లెర్నింగ్, నేచురల్ లాంగ్వేజ్ ప్రాసెసింగ్, ఏఐ చాట్ బాట్స్ వంటి వాటిపై అవగాహన కల్పించారు.

తొలగనున్న కాలువ నిర్మాణ అడ్డంకులు

రెండు గ్రామాల ప్రజలతో ఆర్డీవో చర్చలు

తుని రూరల్, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): తుని మీదుగా నిర్మాణం అవుతున్న పోలవరం ఎడవ కాలువ నిర్మాణ పనుల్లో అడ్డంకులు తొలగనున్నాయి. తాళ్లూరు గ్రామంలో బ్రిడ్జి నిర్మాణం కోసం ఆందోళనబాట పట్టగా, కుమ్మరిలోవలో పరిహారం కోసం నిర్వాసితులు కాలువ పనులకు అడ్డుతగిలారు. ఈ నేపథ్యంలో ఆర్డీవో వారితో నిర్వహించిన చర్చలు సఫలం కాగా, గ్రామస్తుల అవసరాలకు అనుగుణంగా తాత్కాలిక వసతులు ఏర్పాటు చేసి రెండు గ్రామాల డిమాండ్లను ప్రభుత్వానికి తెలియపరచనున్నట్లు ఆర్డీవో రమణి తెలిపారు. ఈ మేరకు రెండు గ్రామాల ప్రజలతో తుని తహశీల్దార్ కార్యాలయంలో సమావేశం జరిపారు. కార్యక్రమంలో తహశీల్దార్ ప్రసాద్‌తో పాటు ఆర్ఐ తాతారెడ్డి, తాళ్లూరు, కుమ్మరిలోవకి సంబంధించిన వీఆర్వోలు ఉన్నారు.

మామిడిపై సస్యరక్షణ చర్యలు అవసరం

జిల్లా ఉద్యానశాఖాధికారి మల్లికార్జునరావు

తొండంగి, మార్చి 6 (ఆంధ్రజ్యోతి) : మామిడి పంటపై చీడపీడలు ఆశించి నష్టం కలిగిస్తున్నందున రైతులు మెరుగైన సస్యరక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా ఉద్యానశాఖాధికారి ఎన్.మల్లిఖార్జున రావు సూచించారు. గురువారం ఆయన బెండపూడి గ్రామంలో ఉన్న మామిడి తోటలను పరిశీలించారు. అనంతరం ఆయన గ్రామంలో ఉన్న కలెక్షన్ సెంటర్‌ను పరిశీలించారు. ఆయన వెంట ఉద్యానశాఖాధికారి విజయలక్ష్మి, తాతాజీ తదితరులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

జగ్గంపేట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): నరేంద్రపట్నం, ఇర్రిపాక, మర్రిపాక ఫీడర్లలో మరమ్మతుల కారణంగా శుక్రవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 3 వరకు ఇర్రిపాక, నరేంద్రపట్నం, మామిడాడ గ్రామాలకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ ఏఈ బి.వీరభద్రరావు తెలిపారు. 11కేవీ ఇండస్ట్రియల్ ఫీడర్, నరేంద్రపట్నం ఫీడర్‌లో మరమ్మతుల కారణంగా ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12 వరకు బాలాజీనగర్, జగ్గంపేటలో ఉన్న థియేటర్స్‌కు, గుర్రంపాలెం, గొల్లలగుంట గ్రామాలకు, రామవరం, మర్రిపాక చేపల చెరువులకు, టవర్ కాలనీ, కాండ్రేగుల, బావవరం గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు.

చలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరణ

ఎటపాక, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ 12వ సంవత్సర ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా చలో పిఠాపురం పోస్టర్‌ను గురువారం సీతాపురం గ్రామంలో ఆపార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోలిశెట్టి సత్యనారాయణ చేతులు మీదుగా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈనెల 14న పిఠాపురంలో నిర్వహించే పార్టీ ఆవిర్భావ వేడుకలకు కార్యకర్తలు, శ్రేణులు తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో జనసేన నాయకులు ఆదినారాయణ, మండల ప్రధాన కార్యదర్శి మారాసు గంగాధర్, రాజశేఖర్‌రెడ్డి, స్వామి, బొడ్డు ఆనంద్ ,తదితరులు పాల్గొన్నారు.

హెల్పింగ్ హ్యాండ్స్ ఆర్థిక సాయం అందజేత

రాజవొమ్మంగి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రంలో గిలాధ్ మెడికల్ షాపు లక్ష్మణ్ స్నేహితుడు అర్తమూరు గ్రామానికి చెందిన ప్రాథమిక వైద్యుడు కాకర శ్రీనివాస్ తమ స్నేహితులకు ఇచ్చిన సమాచారం మేరకు హెల్పింగ్ హాండ్స్ ఫర్ పూర్ అనే నినాదంతో బాధిత తల్లిదండ్రులకు రూ.28వేలు అందజేశారు. ప్రాథమిక వైద్యుడు శ్రీనివాస్ మాట్లాడుతూ మండపేట మండలం అర్తమూరు గ్రామానికి చెందిన తుమ్మలపల్లి సీతారామయ్య, విజయలక్ష్మి దంపతులకు 7వ నెలలోనే కవలపిల్లలు పుట్టడంతో శిశువుల ఎదుగదల సరిగ్గాలేదని పిల్లలను ఇంక్యుబేటర్ బాక్సులో ఉంచారు. రోజువారీ ఖర్చు చాలా అవుతుందని కూలి పనులు చేసుకునే తాము అంత కట్టలేమని సాయంకోసం సామాజిక మాధ్యమాలను ఆశ్రయించారు.

పి4 సర్వేపై శిక్షణ

శంఖవరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): పేదలను గుర్తించేందుకు ప్రభుత్వం చేపట్టిన పి4 సర్వేపై సచివాలయ ఉద్యోగులకు శిక్షణ ఇచ్చారు. గురువారం మండల పరిషత్ సమావేశం భవనంలో సిబ్బందికి దీనిపై శిక్షణ ఇచ్చారు. స్వర్ణాంధ్ర విజన్ 2047లో భాగంగా పేదలను గుర్తించి వారికి మేలుచేసేలా దీన్ని ప్రారంభించినట్లు తెలిపారు. కార్యక్రమంలో పరిపాలన అధికారి ప్రసాద్, గణపతి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డ్రైవర్ రమణపై సస్పెన్షన్ ఎత్తివేయాలి

ఏలేశ్వరం, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీ డిపో వద్ద ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో గురువారం రిలే నిరాహార దీక్షలు చేశారు. డ్రైవర్ రమణకు కార్మికులు మద్దతుగా నిరసనలు తెలుపుతున్నా యాజమాన్యం పట్టించుకోవడం లేదని వక్తలు ఆరోపించారు. వెంటనే సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని కోరుతూ బ్యాడ్జీలు ధరించి కెఎస్ నారాయణ, జీఏ రాజు తదితరులు దీక్షలో కూర్చున్నారు. ఎస్‌ఎమ్‌యుఎ కార్యదర్శి కె.త్రిమూర్తులు, ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి యు.బి.ఎమ్ కుమార్, ఎస్‌పీ రావు, పలువురు కార్మికులు మద్దతు తెలిపారు.

మాడిపోతున్న పూత, పిందె

మామిడి రైతులకు తప్పని నష్టం

గండేపల్లి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): ఈ సంవత్సరం మామిడి రైతులకు నష్టాలు తప్పేలా లేవని పలువురు రైతులు వ్యాఖ్యానిస్తున్నారు. ఉదయాన్నే మంచుతో కూడిన చలిగాలులు వీయడంతో పూత, పిందె మాడిపోతున్నాయని రైతులు వాపోతు న్నారు. మరికొన్ని రోజులు ఇలాగే ఉంటే నష్టాలు తప్పవని రైతులంటున్నారు. మెట్ట ప్రాంతాలైన సుబ్బమ్మయ్యపేట, కె.గోపాలపురం, సింగరంపాలెం,రామయ్యమ్మపాలెం, ఎన్టీరాజాపురం,ఉప్పలపాడు, సూరంపాలెం, రామేశ్వరంపేట తదితర గ్రామాల్లో రైతులు వాటిని ఎక్కువగా సాగు చేస్తున్నారు.

రైతుల విశిష్ట సంఖ్య నమోదు సమర్థవంతంగా జరగాలి

జగ్గంపేట, మార్చి 6 (ఆంధ్రజ్యోతి): రైతుల విశిష్ట సంఖ్య నమోదును సమర్థవంతంగా నిర్వహించాలని వ్యవసాయ మండల అధికారి రెడ్ల శ్రీరామ్ అన్నారు. జగ్గంపేట గ్రామంలో రైతు సేవా కేంద్రం-2లో గ్రామ వ్యవసాయ సహాయకులు రైతులకు చేస్తున్న విశిష్ట నమోదు ప్రక్రియను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో రైతులు, వారి భూముల వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు. ఈ సంఖ్యను పొందడం ద్వారా రైతులకు ప్రభుత్వ పథకాలు, సబ్సిడీలు, ఇతర వ్యవసాయ సంబంధిత సేవలను పొందడానికి ఉపయోగపడుతుందని తెలిపారు.

చెత్త నుంచి సంపద కేంద్రాలను పూర్తిస్థాయిలో నిర్వహించాలి

కిర్లంపూడి, మార్చి 6(ఆంధ్రజ్యోతి): చెత్త నుంచి సంపద కేంద్రాల నిర్వహణ ప్రతీ గ్రామ పంచాయతీలో నిర్వహించాలని డీఎల్‌పీవో బాలామణి అన్నారు. కిర్లంపూడి పంచాయతీని గురువారం సందర్శించారు. తడి, పొడి చెత్త సేకరణపై గ్రామంలోని మహిళలకు అవగాహన కల్పించాలన్నారు. కిర్లంపూడి పంచాయతీ సెక్రటరీ ఎన్‌డీఆర్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఏలూరులో గిరిబాబు పర్యటన

ప్రత్తిపాడు, మార్చి 6(ఆంధ్రజ్యోతి): మండలంలోని ఏలూరులో వైసీపీ ఇన్‌చార్జ్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు. గ్రామంలో వైసీపీ కార్యకర్తలు, నాయకులతో గిరిబాబు సమావేశమై పార్టీ అభివృద్ధికి చేపట్టాల్సిన అంశాలపై చర్చించారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు కొట్టేటి రాయుడు, దాడిశెట్టి రాణి చక్రధర్ తదితరులు పాల్గొన్నారు.